
# బాల



పిల్లల బొమ్మల పత్రిక

బాలలగుత్తి



కుంచాళ అహల్యనుంచి భారతివరకు

అబ్బాయి




రెబ్బప్రగడ ప్రసాద్

బాల పుస్తకాలయం (రాజమండ్రీ)



ఏప్రిల్ నెలలో స్థాపించబడినప్పుడు తీసిన ఫోటో


పరిశుభ్రతకు
పూచీ
తాము తయారుచేసే సరకుల్లో అతి
అమితమైన పరిశుభ్రత ఉండేటట్లు
చూడటం పెప్పర్‌మింట్లు వగైరా
తయారుచేసే ప్రతివారికీ విధి. స్వీట్సు
అపరిశుభ్రంగా ఉంటే, హాని చేస్తవి.
స్వీట్స్ ఎక్కువగా తినేది చిన్నపిల్లలు.
అందువల్ల తమ సావరిన్ స్వీట్స్ ప్రతిదీ
కూడా అమిత పరిశుభ్రంగా ఉంటుందని
కె.సి.పి.వారు గట్టిగా చెబుతున్నారు.
దేశమంతా ఆదరించబడ్డవి
సావరిన్
స్వీట్స్
కె. సి. పి. తయారీ

## ఇండియాలోని పూలచెట్లు

# ది లాజర్‌స్ట్రోమియా



హిందీలో అర్జున్ అని సామాన్యముగా పిలువబడే ఈ పూలచెట్టు తోటలలోని గుబుళ్ల మొదలు అడువులలోని 20 మొదలు 60 అడుగుల ఎత్తువరకుగల చెట్టుగా పెరుగును. బాగా పూచేటప్పుడు అనేకరకముల లేతరక్తవర్ణము, గులాబిరంగుగల పూలగుత్తులతో యీచెట్టు నిండియుండి ఎండాకాలమంతా చూచుటకు చాలామనోహరముగా అగుపడును.

ఇండియాయొక్క పశ్చిమతీరముపొడుగునన్నూ, దక్కన్ పీఠభూమి, మధ్యఇండియా, బెంగాల్, అస్సాములలో ఈచెట్లు పెరుగుచున్నవి. ఇవి చాల ఎక్కువగా బర్మా, మలయా, చైనా, సిలోన్ దేశములలోకూడ ఉన్నవి.

మీయింటి సమీపములో ఈ పొదగాని చెట్టుగాని ఉన్నదేమోచూచి దానిని చక్కగా గమనించుము. ఈ లాజర్‌స్ట్రోమియా రంగు వేసి ఈవరసను నీ టాంకో స్క్రాపు పుస్తకములో పోగు చేయుము.



తరువాత సంచికలో ఇంకొక రకముకొరకు వేచియుండుము.

హమామ్ & 501 సబ్బులను తయారుచేయువారిచే ప్రకటింపబడినది.




ది టాటా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

# ప్రకటన

"ఇండియాలోని పూలచెట్లు" అను అనేకరకములను సూచించే ముచ్చట యగు నొక క్రొత్తవరుసను మేము ప్రారంభిస్తున్నాము. మీరు వాటికి రంగు వేసి మీ "టాంకో స్క్రాపు పుస్తకము" లో ఉంచాలి. మీ చుట్టుప్రక్కల నుండే పూలచెట్లను మీరు గుర్తించుటకు యివి చాలా సహాయపడును.

ఒక స్క్రాపు పుస్తకము కావాలంటే ఈ దిగువ వివరములు పూర్తిచేసి, యీప్రకటనను ఈ క్రింది ఎడ్రసుకు పంపాలి.

ది తాతా ఆయిల్ మిల్సు కం॥ లి॥

పోస్టుబాక్సు 63, బొంబాయి.

పేరు..............................................................

ఎడ్రసు..............................................................

పత్రిక..............................................................



నూరుపాళ్లూ వైద్యరీత్యా తయారుచేసిన

# నేత్రవృద్ధి తైలము

ఒకసారి ఉపయోగించి చూడండి.




ఈ నూనె వాడితే తెల్లని కురులు నల్లగాను, నిడుపుగాను అవుతుంది. శాలేశ్వరము పోగొట్టి శిరస్సునకు చల్లదనము గ్యారంటీతో గుణమిస్తుంది.

డాక్టర్ వి. ఎన్. పిళ్లైయ్

శ్రీ రాజరాజేశ్వరీ సిద్ధ నిలయం

నెం 15, జనరల్ సామినాయకన్ వీధి,

తిరువళికేణి, మదరాసు,

4 ఔన్సు వెలరూ 1-12-0

24 ,, వెల రూ 9-0-0

తపాల్ ఛార్జీ వేరు.

మావద్ద కడుపునొప్పి, తేమలు, కాశము, ఆస్త్మా, తెల్లకుష్టు, కుష్టు, చర్మవ్యాధులు మొదలగు తీరని వ్యాధులను ఉత్తరవాదముతో తీర్చబడును. వివరములకు వ్రాయుడు. ఏజంట్లు కావలెను.

# వింత గొలిపే ధరలు




మా సొసైటీ తాలూకు విక్రయ శాలలలో దొరికే మేలురకం చేనేత గుడ్డలు మామూలు మార్కెటు ధరలకన్న నూటికి 10 మొదలు 20 వంతులు తక్కువ ఖరీదులో వుంటయి. ఎందుకంటే ఇక్కడ మధ్యవారి లాభాలువుండక, కొనేవారికి ఫాక్టరీ ధరలకు గుడ్డ లభ్యమవుతుంది. సరుకెప్పుడు తాజాగా వుంటుంది. నమూనాలు అతినవీనంగా, అనేక రకాల అభిరుచులకు అనుకూలంగా వుంటాయి. రంగులు ఎంతో అందగా వెలవనివిగా వుంటాయి. నేత బహు గట్టిగా వుంటుంది. మన్నికకూ, వాడుకకూ చేనేత గుడ్డను మించినదిలేదు.

సరాసరి మగ్గాలమీదినించి మీకు:
ధోవతులు • చీరలు • షర్టింగులు • తువ్వాళ్లు • అద్దకాలు • జంపకాణాలు
చిటీగుడ్డలు • కప్పడాలు • టేబిల్ లైనెన్ • దుప్పట్లు • రూమాళ్లు • లుంగీలు
వుత్తరీయాలు • దోమతెరలు • మెత్తలు • దిండ్లు • అన్నియు దొరకును.

## మద్రాస్ కోఆపరేటివ్ చేనేత గుడ్డలు

## నిర్ణయ ధరలకు తాజా సరకు

# మీ పిల్లలు బలారోగ్యంగా పెరిగేటట్లు చూడండి

హిందూ దేశంలో ముఖ్యంగా దక్షిణ ప్రాంతాలలో ఆహార వస్తువులందు సత్తువతనం లేదనీ అట్టి ఆహారాలపై పెరిగే శిశువులు ఆరోగ్యవంతులుగనూ, దృఢకాయులుగనూ ఉండరనీ శాస్త్రకారులు వక్కాణించుచున్నారు.



మెక్లెక్ వారి శిశు ఆహారములలో ముందుగ జీర్ణింపించిన శాకాహారపు ప్రొటీన్లసారము, గ్లూకోసు ఉన్నాయి. మెక్లెక్ సిరప్ కాల్విటాలులో ముఖ్య విటమిన్లు ఖనిజలవణాలు ఉన్నాయి. ఈ రెండూ శిశు ఆహార లోపాలను తీర్చడానికి ముఖ్యమైనవి.

మీ శిశుశరీర పోషణ మీ చేతిలో వున్నదే: వారికి మెక్లెక్ ఆహారాలిచ్చిన మీదట ఎలా పెరుగుతారో మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది.

సమపాలనాహారాలకు ఈ మెక్లెక్ ఆహారములు మహాసహాయకారులని ఆహారపరిశోధకులు ప్రకటించారు. మెక్లెక్ ఆహారాలు సులభ జీర్ణవంతములు. ఖనిసారవంతములు; కావి మందులూ మత్తు కల్పించేవి కావు.

★

శిశువులకు: మెక్లెక్ వారి ప్రొటీను లోపనివారణీ యాహారము.

విటమిను లోపనివారణకు: సిరప్ కాల్విటాల్.

**మెక్లెక్ న్యూట్రిమెంట్సు**

మీ ఆహార పదార్ధములను సమపాలనం చేయును.

సవివరాలను ఈ క్రింది వారినడగండి.

మెక్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్



# మీ ముద్దుల బిడ్డ

చంటి పిల్లల పెరుగుదలకు గాఢమైన భంగములేని నిద్ర అత్యావసరము —ఎప్పుడు చంటి బిడ్డ నిద్రపోక, ఎడతెరిపిలేక ఏడ్చుచుండునో అప్పుడుయేదో దోషమున్నదని గ్రహించుడు.

చంటి బిడ్డకు జ్వరముతగిలినా, మలబద్ధకమైనా, కుట్టునొప్పితో బాధపడినా తక్షణమే గ్రైప్‌కాల్ యివ్వండి. వెంటనే గుణముకనిపించి బిడ్డ స్వేచ్ఛగా నిద్రపోవును.

బిడ్డ ఉన్న ప్రతి యింట్లోను, గ్రైప్‌కాల్ సీసా ఒకటి ఎల్లప్పుడూ ఉంచుట అవసరము—ముఖ్యముగా పండ్లు వచ్చేటప్పుడు అత్యావసరము.

Meclec

## గ్రైప్-కాల్



అన్నిరకాల బిడ్డ వ్యాధులకు

ది మెక్‌లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మస్యూటికల్సు లి.

99-ఎ ఆర్మీనియన్ స్ట్రీట్. జి. టి. మద్రాసు

ADARTS MNP 46 Telugu

# తల్లీ — పిల్లా

పాపలు

ఎండుగాను

పీలగాను

ఎందుకు వుంటారు?

తల్లులు బలంలేకుండా

జబ్బువారైతే

వారికి పుట్టిన పిల్లలు కూడా

ఆలాగే వుంటారు.

స్త్రీల జబ్బులకు మంచి

మందు ఏదంటే—

## లోధ్ర

ఈ పేరు అందరూ విన్నదే-

అయినా దీనిని గురించి మీ

అమ్మతో చెప్పండి.

“లోధ్ర” దొరికేచోటు:

కేసరీ కుటీరము లిమిటెడ్.

రాయపేట - మదరాసు 14.





'BALA' CHILDREN'S ILLUSTRATED MONTHLY

సంపాదకుడు: న్యాయపతి రాఘవరావు. బి.ఎ.

సహాయ సంపాదకురాలు: న్యాయపతి కామేశ్వరి బి.ఎ.,ఎల్.టి.

సంపుటి 3] సెప్టెంబరు 1947 [సంచిక


# స్వాతంత్ర్యం


ఆగస్టు 15 వ తేదీని ఆంధ్ర దేశంలో బాలబాలికలు రంగు రంగుల చిన్నచిన్న జెండాలు ఎగుర వేస్తూ, పాటలుపాడి ఊరేగించి, ఎంతో సరదాగా స్వాతంత్ర్య దినోత్సవం చేశారు. అయితే, స్వాతంత్ర్యం అంటే ఏమిటో మీకు అసలు తెలుసా?

మొన్నను ఒక చిట్టి రచయిత ఇలా రాశాడు:

"బాలన్నయ్యా! మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది గనుక, ఇంక మన ఇష్టంవచ్చినట్లు చేయవచ్చును. నాకుకూడా స్వాతంత్ర్యం వచ్చింది. నేను ఎవ్వరిమాటా వినను. నా ఇష్టం వచ్చినప్పుడు బడికి వెళ్తాను" —అంటూ రాశాడు.

చిట్టి తమ్ముళ్లూ! చిట్టిచెల్లాయిలూ! చూచారా యీరచయిత ఎలా రాశాడో! స్వాతంత్ర్య అంటే పెద్దలమాట వినకపోవ కాదు. మనరాజ్యం మనం బా ఏలుకోడానికి ఇప్పుడు స్వాతంత్ర్య (అంటే పూర్తిఅవకాశం) వచ్చిం ఇన్నాళ్లూ బ్రిటిషువారిపరిపాలన వున్నాం. ఇప్పుడు మనరాజ్య మనకి వచ్చింది. అంతేగాని వ ఇష్టంవచ్చినట్లు అల్లరి చేయవ కాదు!

పిల్లలు పెద్దలమాట విన పెద్ద పెద్ద చదువులు చదవా దేశం అభివృద్ధికోసం పాటుపడ ఇంకా ఇంకా ఎన్నో మంచి మ పనులు, అందరికీ ఉపయోగి పనులు చేయడానికి మనకు బో అవకాశాలు ఇకముందు కల తాయి. అటువంటి మంచిపన చేయడానికి మనకి స్వేచ్ఛవచ్చి తెలిసిందా?



# గణపతి

పెద్ద బొజ్జవాడు
పేరైన దేవుడు
పచ్చ గరికకె
వరమిచ్చు వాడు
ఏనుగైన లేని
ఎలుక గుఱ్ఱపు రౌతు
కనికరమున మనల
గాచు బాల!

రచన : కోలా సన్యాసిరావు (సాలూరు)



# ఎల్లప్పుడూ ఎగరాలి!



మన పనులన్నీ ఆటంకంలేకుండా, సరిగా, బాగా జరిగేటట్లు వినాయకుడు చూస్తాడు. వినాయకచవితినాడు మన బాలవినాయకుడ స్వతంత్రజెండా ఎగురవేస్తాడని మన చిత్రకారుడు పి. రామారా

# నేను స్వతంత్రుడను

రచన : డాక్టర్

చిలుకూరి నారాయణరావు

స్వతంత్ర దేవుడు
స్వతంత్రముగ నా
చిన్ని దేహమున
స్వతంత్రవాయువు
సంపూరించెను.
చిన్ని పాపనై
యుండగ తల్లియు
స్వతంత్రమనియెడి
చనుబాల్గుడిపెను.
చిన్ననాటనే
చిన్ని చేతులను
చాచితి, చూచితి
స్వతంత్ర దేవత
నాలింగించితి.
స్వతంత్రుడను నే
స్వతంత్ర దేశపు
బాలయోధుడను
పూర్వుల కంటెను
ధన్యుడను, నే మాన్యుడను.

# వచ్చింది! వచ్చింది!

రచన: కంతిమహంతి

కామేశ్వరరావు పట్నాయిక్

(విజయనగరం)

వచ్చింది ! వచ్చింది ?
మనకో రాజ్యం వచ్చింది.
మనకు స్వరాజ్యమొచ్చింది.

చదువుకొనుటకు
చక్కనిస్కూళ్లు
రకరకమ్ములా
పుస్తకములు
రంగురంగుల జెండాలు
దొరికేరాజ్యం వచ్చింది.

బాలల తల్లులు
బాలల తండ్రులు
ప్రభుత్వమంతా
నడిపిస్తారు.

అదుగో అదుగో
ఢిల్లీలోనే
నాయకులంతా
తెచ్చారు
మనకోరాజ్యం
తెచ్చారు.

వచ్చింది ! వచ్చింది !
మనకోరాజ్యం వచ్చింది
మనకు స్వరాజ్య మొచ్చింది!




తండ్రి:—ఏమిరా! బొమ్మలు కొంటానన్నావు. కొనవేమీ?

కొడుకు:—నాకీబొమ్మలు ఒద్దునాన్నా?

తండ్రి:—ఏమీ?

కొడుకు:—బొమ్మలు బాగున్నాయికాని ఆ అమ్మే వాడిని
చూస్తే భయంవేస్తోంది నాన్నా!

తండ్రి:—ఫరవాలేదు. వాడూ మనవాడే. మంచివాడే.

కొడుకు:—అబ్బ! నాకు మూడురంగుల జెండా కావాలి
పద అది కొందుగాని.

# పేదవాళ్ల పిల్లలు

రచన ; సెట్టి ఈశ్వరరావు.

## చదువు

మా బళ్లో పేదవాళ్ల పిల్లలు లేరు. పేదవాళ్లంటే పాచిపని వాళ్లు, కూలివాళ్లు, అడుక్కునే వాళ్లు. వాళ్ల పిల్లలు పేదవాళ్ల పిల్లలు. లచ్చి పేదది, లచ్చి మా యింట్లో పాచిపనిచేస్తుంది. ఇల్లు తుడుస్తుంది. ఎంగిళ్లెత్తుంది. బట్టలుతుకుతుంది. దానికి నాన్న నాలుగు రూపాయలు జీతం ఇస్తాడు.

నాన్న కచేరిలో కాయితాలు రాస్తాడు. నాన్నకి రెండువందల రూపాయలు జీతం. లచ్చి పేదది. లచ్చికి చదువురాదు, లచ్చికి నాలుగురూపాయిలే జీతం.

పేదవాళ్లు పిల్లన్ని బళ్లో వెయ్యరు. పేదవాళ్లకి చదువు రాదు. లచ్చికి ఒక కూతురుంది. దానిపేరు "సుబ్బి". లచ్చికి ఒక కొడుకున్నాడు. వాడి పేరు "రామిగాడు". సుబ్బినీ, రామిగాణ్నీ, లచ్చి బళ్లో వెయ్యలేదు. పేదవాళ్ల పిల్లలికి చదువురాదు. మనల్ని బళ్లో వేస్తారు. మనకి చదువొస్తుంది. బడిజీతం కట్టడానికి పేదవాళ్లదగ్గర డబ్బుండదు. నాన్నఇనప్పెట్టెలో డబ్బుఉంటుంది. లచ్చి జీతం నాలుగురూపాయలు, నాన్నజీతం రెండు వందలు.

పేదవాళ్ల పెద్దవాళ్లు నౌఖరీ చేస్తారు. మన నాన్నలు ఉద్యోగంచేస్తారు. పేదవాళ్ల పిల్లలుకూడా నౌఖరీ చేస్తారు. లచ్చి, వాళ్ల సుబ్బినీ, రామిగాణ్నీ నౌఖరీలో పెట్టింది. మనం నౌఖరీచెయ్యం. సుబ్బికీ, రామిగాడికీ, రమణయ్య షావుకారుగారింట్లో తిండిపెట్తారు. మనం మనింట్లోనే భోంచేస్తాం. సుబ్బి, రామిగాడూ ఎంగిళ్లు పెట్టినా తినేస్తారు. మనమో — ఛి ఛీ; గొప్పవాళ్ల పిల్లలెక్కడైనా ఎంగిళ్లు తింటారా?

పేదవాళ్ళపిల్లలుకూడా చదువుకోవాలని మైదానంలో మీటింగు పెట్టారు. నేను మామయ్యతో మీటింగు కెళ్ళాను.

"చదువుకుంటే మంచిది. చాలా సంగతులు తెలుస్తాయి. చదువుకుంటే ఉద్యోగాలువస్తాయి. ఉద్యోగాలు వస్తే డబ్బువస్తుంది. తెలివివస్తుంది. తెలివిగలవాళ్లు మన దేశానికెంతో అవసరం. తెలివిగల వాళ్లు, ఎంతఎక్కువగావుంటే మన దేశం అంతగొప్పదవుతుంది, గాంధీ నెహ్రూ చదువుకోబట్టే కదా తెలివైనవాళ్ళయ్యారు. అటువంటి తెలివైన వాళ్లుండబట్టేకదా, మనల్ని లాఠీలతోకొట్టి, జైళ్ళలో పెట్టిన ఇంగ్లీషు వాళ్లు వెళ్ళిపోతున్నారు. ఇంకా మన దేశంలో చదువుకున్న వాళ్ళు చాలా తక్కువ మందే. అందుచేతఅందరూచదువుకోవాలి. గొప్పవాళ్ళు ఎలాగా చదువుకుంటారు. పేదవాళ్ళు చదుకోవడమే ముఖ్యం. చదువుకోనివాళ్ళు ఒక్కరూ వుండకూడదు" అని మామయ్య లెక్చరిచ్చాడు. చదువుకోవాలని పెద్దకాలేజీ పిల్లలు పద్యాలు చదివేరు.

నేను ఇంటికొచ్చే సరికి చాలా రాత్రయింది. "ఎక్కడికెళ్ళావురా వెధవా" అని తాతయ్య తిట్టాడు. మామయ్యతో మీటింగు కెళ్ళానని చెప్పాను. "ఏం మీటింగ"ని అడిగాడు తాతయ్య. "పేదవాళ్ళు చదువుకోవాలని మీటింగు" అని చెప్పాను. "ప్రతి వెధవకీ చదువే-చదువు చవకయి పోయింది." అన్నాడు తాతయ్య.

పేదవాళ్ళుచదువుకోవడం తాతయ్యకి యిష్టంలేదు. పేదవాళ్ళు చదువుకోవాలని మామయ్య లెక్చర్లిస్తాడు.

అందరూ లెక్చర్లిస్తున్నారని, గవర్నమెంటు కూడా పేదవాళ్ళు చదువుకోవాలంది. పిల్లల్ని బడికి పంపకపోతే, శిక్షవేస్తాం అని దండోరా వేశారు. బుద్ధిగా బడికి పంపితే, పేదపిల్లలికి ఊరికినేభోజనం పెడతానంది, గవర్నమెంటు.

సుబ్బి, రామిగాడూ బళ్ళో చేరతామన్నారు. "రమణయ్య షావుకారుగారు పెట్టేతిండి బడివాళ్ళే పెడతారుగదా, పిల్లల్ని బడికి పంపు" అని మామయ్య లచ్చికి చెప్పాడు. లచ్చి వాళ్ళని బళ్ళోకి పంపింది. వాళ్ళకిపలకలూ పుల్లలూ బడివాళ్ళు డబ్బుపుచ్చుకోకుండానే యిచ్చారు.

సుబ్బి, రామిగాడూ వాళ్ళమ్మ మాదొడ్లో అంట్లతపేలాలుతోము

తూంటే, దొడ్డి గుమ్మం మీద కూచొని, "కా గుడిస్తే కి గుళ్ళో దీర్ఘమిస్తే కీ," అని గుణింతాలు చదివేవాళ్ళు.

కాని రెండు నెలల తరవాత బడివాళ్ళు భోజనం పెట్టడం మానేశారు. "పేద వాళ్ళకి తిండి పెట్టడానికి చాలా ఖర్చయిపోతోందీ, గవర్నమెంటు దగ్గిర డబ్బులేదు- కాబట్టి ఇకనుండి భోజనం లేకుండానే చదువుకోవాలి" అని బడివాళ్ళు చెప్పారు. పేదవాళ్ళపిల్లలు బడి మానేశారు. సుబ్బి, రామిగాడుకూడామానేశారు. మానేస్తే మామయ్యొచ్చి మానిపించొద్దని లచ్చికి చెప్పాడు.

"నౌఖరీలో పెట్టకపోతే వాళ్ళకి తిండి ఎక్కణ్ణుంచి వస్తుంది" అంది లచ్చి. తనింట్లో తిండి పెట్టిస్తాను, బడి మానిపించొద్దన్నాడు మామయ్య. "అంత కన్న పుణ్యమా" అంది లచ్చి.

ఇదంతా తాతయ్య విని, తన చుట్టనిప్పు లాగ ఎర్రగా కళ్ళుచేసి "నీ కెందుకురా యిదంతా" అన్నాడు.

పేదవాళ్ళు చదువుకుంటేగాని, దేశం బాగుపడదన్నాడు మామయ్య.

చదువు చవకయిపోయిందన్నాడు తాతయ్య.

చదువు చవకయితేగాని దేశం ప్రియమవదన్నాడు మామయ్య.




రామిగాడి చదువు

# పుష్ పుష్ బండీ!

బాలా!

ఈ పుష్ పుష్ బండీ నీకోసం తయారుచేయించాను. ఇందులో కూచుంటావా? కూచుంటే యీ బండీని తోసేవాళ్లేరీ?



బండీని తోసేవాళ్లు లేకపోతే నీకో ఉపాయంచెప్తాను. అలాగ చెయ్యి. ఈ పుస్తకం నీకు ఎదురుగా పట్టుకొని గుండ్రంగా గిరగిర తిప్పు. అలాతిప్పితే చక్రాలు గిర్రున తిరుగుతాయి. నీ ఇష్టంవచ్చినంత సేపు అలాతిప్పి ఆడుకో! ఏం!

తయారు: "సుబ్రాయుడు—మెడికో"

# బంగారు చెల్లాయి

చిన్న చిన్న చెల్లాయి
చిక్కుడుకాయ చెల్లాయి
పొన్న పొన్న చెల్లాయి
పొట్లకాయ చెల్లాయి
కన్న కన్న చెల్లాయి
కాకరకాయ చెల్లాయి
వన్నె వన్నె చెల్లాయి
వంకాయ చెల్లాయి
చిట్టి చిట్టి చెల్లాయ
చింతకాయ చెల్లాయి
బంగారు చెల్లాయి
బాదంకాయ చెల్లాయి

రచన: పిల్లలమర్రి సర్వమంగళప్రద (గుంటూరు)

# "ఎలుకతోక!"



అప్పుడు
శాంతకు బడికి వెళ్లడమంటేనే సిగ్గు.
ఎంచేత ?
తన జడనుచూచి స్నేహితులంతా తనను
"ఎలుక తోకా" అని పిలిచి ఉడికించేవారు.



కాని - ఇప్పుడో!
అంతా మారిపోయింది.
చక్కని నల్లని పెద్దజడతో
కలకలలాడుతూ శాంత
సరదాగా బడికి వెళుతోంది.
ఇంత చక్కని జడ పెరగడానికి
కారణం తెలుసా? శాంత

## జాబ్‌కో హేర్ గ్రోయర్‌ను

వాడింది.

## జయభారతం కంపెని
మదరాసు - బెంగలూరు - ఎర్నాకులం





**JAYABHARATHAM Co.**
MADRAS-BANGALORE-ERNAKULAM

ABDUL




# బాల కాశీమజిలీలు




రచయిత: కొండపల్లి వెంకటరామదాస్, తుని.

## 6-వ మజిలీ

మార్గంలో మన బాలయ్య పుట్టినరోజు చేసుకోవటంవల్ల 6-వ మజిలీకి ఆలశ్యంగా చేరుకున్నారు మనబాలయ్యా, తాతయ్యానూ! చిత్రం, ఆ మజిలో ఎక్కడచూద్దా మన్నా సత్రాలే, అయితే, ప్రతి సత్రంలోనూ వాళ్లకి ఒకే ఒకవింత కన్పించ సాగింది. అదేమిటంటే, ప్రతి సత్రంలోను, లోతట్టు గోడ మీద ఒక పెద్దచిత్రపటం వ్రాయ బడియుంది. అదెన్నాళ్లయిందో కాని, అప్పటికీ, వీళ్లు చూచినప్ప టికీ ఒక్కలాగేవుంది చెక్కు చెదరకుండా. దాంట్లో సముద్రం ఒడ్డున ఒక గొల్లవాడు, వాడెదుట పెద్ద పెద్ద రత్నాలరాసులు పోయ బడి వున్నట్లుగా జీవంతో యున్నట్లు చిత్రించబడియున్నది. పైగా ఆ చిత్రకారుడు ఆ పటం మీద ఇలాకూడా వ్రాసేడు:- "సముద్రుని సాధించిన వీరగొల్ల మహారాజు". ఈ వింతచూడం గానే, వేరే బాలయ్యచేత అడి గించుకోవటం ఎందుకని, తనే కాస్తపొడుం, మూతిమీదికన్నా ల్లోకి పోనిచ్చి, ఆ వింత కథను బాలయ్య కిలాచెప్తూన్నాడు:-

### "వీరగొల్ల మహారాజు కథ"


విను! విను! బాలయ్యా! ఒకా నొకప్పుడు గొల్లపేట అనే ఒక గొల్లపల్లె ఇప్పుడు మనం మజిలీ చేసిన గోకులరాజ్యానికి చెందినది. ఆ పల్లెలో "వీరగొల్లడు" గొల్లల నాయకునికి లేక లేక కలిగిన కొడుకు. పుట్టుకతోనే అబ్బిందా యన్నట్లు, ఆ వీరగొల్లనికి పట్టు

దలన్నది పట్టుపడింది. అయితే ఒకవిశేషం, ఈ వీరగొల్లని పట్టుదల ఎంతసేపూ మంచివాటిమీదే కాని, చెడువాటిమీద కాదు! ఉదాహరణకి, తనతండ్రి వాళ్ల పల్లెలోవున్న పంతులు బాపనయ్య దగ్గఱ చదువుకువేస్తే, తోటిపిల్లలందరికన్నా ముందఱ వంటబట్టించుకొన్నాడు ఆ చదువులన్నీ. మేతకి తనపశువులన్నింటినీ అందరికన్నా ముందు తోలించుకొని వెళ్లి, మళ్లా అందరికన్నా వేగంగా తీసుకువచ్చేవాడు. ఇలా ప్రతీ విషయంలో తనే ముందరవుండేట్టు పట్టుదలగా వుండేవాడు వీరగొల్లడు.

రాజు పశువులమేతకి అడవికి వెళ్లేటప్పుడు, వీరగొల్లనితండ్రివచ్చి ఇలా అనేవాడు "నాయనా? నీవు మాత్రం పశువులను మేపేటప్పుడు, ఉత్తరదిక్కుగా వెళ్లకుమా! అక్కడ ఒకఋషిగారున్నారు. ఆయన నీమీద అలిగి శాపంఇచ్చి చంపేస్తారు. ఈ విధంగా తనను రోజూ హెచ్చరించటంవల్ల, తన తండ్రే తన కీవిధంగా చెప్తున్నాడా, మిగతా స్నేహితుల తండ్రులుకూడా ఇలా చెప్తున్నారా? లేదా? అన్న అనుమానంతో, ఒకరోజున అడవికి మేతకి పశువులను తీసుకువెళ్లినప్పుడు, తోటి గోప బాలురనుకూడా అడిగితే, వారు తమ తండ్రులుకూడా అలానే చెప్తున్నారని చెప్పేరు.

ఆతక్షణం వీరగొల్లడు ఎలాగైనా, తనస్నేహితులు వద్దంటున్నా చూడాలని నిశ్చయించుకొన్నాడు. వారందర్నీ అక్కడే వుండమని ధైర్యంచెప్పి, తనదగ్గరున్న ఒకవాడి కొడవలి తీసుకొని, ఆ అడవిలో మంచి మంచి పళ్లు కోసుకుని, ఆకులతో డొప్పలా కట్టిం అందులో తను కోసినపళ్లు జాగ్రత్తచేసి, మునిగారి ఆశ్రమం దిక్కుగా బయలుదేరాడు. మన గొల్లడు తీరా తను వెళ్లేటప్పటికి ఆ ఋషి మాంచి తపస్సులో వున్నాడని, ఆయనెదురుగుండా ఆ ఫలమునుంచి, తలవంచి నమస్కరించి నిలబడ్డాడు.

ఆలా కాసేపయ్యాక, ఋషి కన్నులువిప్పి, ఎదురుగా ఫలముల నతిభక్తితో తెచ్చిన వీరగొల్లని చూచి సంతోషించి, అతని భవిష్యత్తునంతా తన దివ్యదృష్టితో




చూచి, వీరగొల్లనిదీవించి ఇలా అన్నాడు:-నాయనా! మీగొల్లలు నన్ను కలుసుకోటానికే భయపడుతున్నా, నీవు భక్తితో ధైర్యంగా నాకు పళ్లుఇచ్చినందుకు చాలా సంతోషిస్తూన్నా- నీవు ముందు ముందు గొప్ప గొప్ప పనులుచేసి గొప్ప మహారాజు అవగలవు. ఇక వెళ్లునాయనా. ఆ విధంగా ఋషి గారిదగ్గఱ శెలవుతీసుకొని, తన గొల్లపిల్లల్ని కలుసుకొన్నాడు. వారందరకీ, వీరగొల్లడ్ని చూడంగానే ప్రాణాలు లేచివచ్చినై. మెల్లగా ఈ సంగతి పిల్లలనుండి పెద్దలదాకా పాకింది. ఆగొల్లిగూడెం అంతా అమ్మయ్యో! మన గొల్లడు ఎంతపనిచేశాడో! అని ఆశ్చర్యపోయ్యారు. గొల్లనాయకుడు వీరగొల్లడ్ని కూకలేశాడు. ఈ సారెప్పుడూ ఆపని చేయవద్దని. అయినా మన వీరగొల్లడు సులువు చిక్కినప్పుడల్లా మునిగార్ని దర్శించుకోవటం మానేవాడుకాడు.

కాలంగడవగా వీరగొల్లనికి పెండ్లీడువచ్చింది. తండ్రి, ఓ పెళ్లికూతుర్ని తీసుకువస్తే, నేను మన ఏలికయైన కాశ్మీరరాజుగారి కూ

తుర్నే కాని పెళ్లాడనన్నాడు. గొల్లలంతా గొల్లుమన్నారు. తండ్రి కేకలేశాడు. స్నేహితులు చాలా ప్రమాదంఅన్నారు. కాని! మన గొల్లడు మాత్రం పట్టినపట్టు విడవలేదు! నేనుమాత్రం, రాజుగారి కూతుర్నే పెళ్లాడుతానని ఉరకలు వేయసాగాడు. మెల్లగా, ఆనోటా యీనోటా కాశ్మీరరాజుగారి చెవినిపడగానే, వెంటనే వీరగొల్లడ్ని కాళ్లూచేతులూ కట్టి తీసుకురమ్మని ఆజ్ఞాపించారు.

రాజానుమతిసారంగా వీరగొల్లడ్ని హఠాత్తుగా తీసుకొపోయి రాజుగారెదుటపెట్టారు. రాజుగారెదుటకూడా, భయం లేకుండా, మనగొల్లడు పాతపాటే పాడాడు. దానితో రాజుగారికి ఇంకా బలే కోపమొచ్చి, మంత్రితో ఆలోచించి, వాడితో ఇలా అన్నాడు:- ఏయ్! వీరగొల్లా! నాకూతుర్ని పెళ్లాడ తలచుకుంటే, నాకు నీవు మూడు రోజుల్లోపుగా, దోసెడు సముద్రరత్నాలు తీసుకువచ్చి ఇయ్యాలి. అలా ఒకవేళ ఇవ్వలేకపోతే, నాల్గవనాడు నీపీక ఎగిరిపోగలదు. నిష్కారణం ఎందుకు చచ్చిపోతావ్! ఏదోఒకటి ఆలోచించుకొని రేపటికి నాకు తెలియజేయి, అని ఖచ్చితంగాచెప్పి, వీరగొల్లడ్ని విడిపించి పంపించాడు.

పాపం! వీరగొల్లడు లేనిధైర్యం తెచ్చుకుని, ఎవరికీ తెలియకుండా తన ఋషి నాశ్రయించి శరణు వేడాడు. ఆయన గొల్లడ్ని కరుణించి, ఒకమంచిమంత్ర ముపదేశించి పంపాడు. ఆమంత్రాన్ని బాగా అవగాహన చేసుకుని, గొల్లడు, రాజుగారిదగ్గఱకెళ్లి రత్నాలుతెస్తాను చూసుకోమని చెప్పి బయలుదేరి వెళ్లి సముద్రపొడ్డున కూర్చొని, సరిగ్గా మూడుసార్లైనా మునిగారి మంత్రం జపించాడో లేదోకాని, సముద్రుడతనికి ప్రత్యక్షమైనాడు. తనబంటులైన జలదేవతలచేత, ఆవింతవింతైన రత్నాలు, గొల్లనిముందఱ రాసులురాసులుగా పోయించి మాయమయ్యాడు. ఈవింత కళ్లారాచూచిన రాజభటులు, తమ రాజుగారి కీసంగతి తెలియపరుస్తే, ఆయనఖంగారుగా ఎలావున్నవాడలా మంత్రిగార్ని కూడాతీసుకుని, చక్కావచ్చేశాడు సముద్రపొడ్డున నున్న వీరగొల్లని దగ్గఱకు. ఆరత్నాలన్నింటినీ చూడంగానే రాజుగారికి, మంత్రిగారికి



కళ్ళుతిరిగినై! వీరగొల్లడు "ఏమం డోయ్ రాజుగారూ! ముష్టిపెడు తూన్నట్లు, దోసెడేవిటి? ఇవిగో కావల్సినన్ని మీ ఓపిక" అంటూ, బళ్లు తెప్పించి, వాటిమీద రాజు గారి ఖజానాలలో పోయించినాడు. సముద్రుడ్ని సాధించి వచ్చిన మహానుభావుడు, ఎవరైతేనేమని, వెంటనే తన కూతుర్నిచ్చి పెళ్లి చేశాడు వీరగొల్లనికి ఆ కాశ్మీరరాజు. గొల్లాడు రాజుకూతుర్ని పెళ్లాడుట యేమని, తోటిరాజులు, వీరగొల్లని మీదికి యుద్ధానికివస్తే, తన దివ్య శక్తివల్ల, వాళ్లందర్నీ ఓడించేశాడు. కాశ్మీరరాజు, ఋషి ఆజ్ఞానుసారంగా వీరగొల్లనికి పట్టంకట్టేశి, తను ఋషితో కూడా తపస్సుచేయటానికి వెళ్ళిపోయాడు. యీవీరగొల్లడే యీ పతాలన్నింటినీ, తనప్రభ తర తరా లుండిపోవాలని వ్రాయించి, అట్టిపెట్టించిన వీరగొల్ల మహారాజు! దీనిలోవింత ఇదిసుమా బాలయ్యా! అని తాతయ్య ఊరుకోగా, బాల య్య తర్వాత మజిలీకి ఏంటో ప్రయత్నం చేస్తున్నాడు—మళ్ళా మజిలీలో!—ఏం?

# గళ్ల రామాయణం

బాలా!

రామాయణం చదివితే చాలా మంచిది అని పెద్దలు చెప్తారు. ఇదిగో మీకోసం గళ్ల రామాయణం తయారు చేశాను.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| డ | వు | ల | కే | సీ | త | ను | పా |
| అ | హా | వా | గె | ను | ను | ధ్య | ఎం |
| డి | మా | వి | ను | వ | రా | యో | చె |
| పు | ట్టి | బా | త | ణు | చ్చి | అ | ను |
| కు | న | ల్య | సీ | డు | తె | ను | త |
| ర | ధు | ము | న | లం | గా | వా | సీ |
| శ | ము | రా | లూ | క | ట్టి | ని | పి |
| ద | డు | శ్రీ | చె | ర | పె | ని | చం |

ఈ రామాయణం చదివి ఆ కథ మీ అమ్మమ్మకి చెప్పండి.

కూర్పు: గరుడా సీతాపతి, వెంకటరావు.
(విశాఖపట్టణం)

# గొప్ప తోక జీతాలు!

బాలా! నీవు బడికి వెళుతున్నావా? నీ చెల్లాయిలాలు కూడా పోతున్నారుకదూ! బడిలో నీకు చదువు చెప్పే పంతుళ్ల కష్టాలను ఎప్పుడయినా తెలుసుకున్నావా? చెపుతా విను.

జర్మనీ, జపాను, ఇంగ్లాండు, మొదలగు దేశాలలో నూటికి నూరుమంది చదువుకున్నవాళ్లే. మన దేశంలో ఎంతమంది చదువుకున్నారో తెలుసా? నూటికి పది మంది మాత్రమే. చూడు! మనం, వాళ్లందరికంటే గూడ ఎంతచదువు రానివాళ్లమో! అయితే మనం మొద్దువాళ్లమా? చదువు రాక పోవటానికి. అబ్బే! అదేమికాదు. కారణం చెపుతావిను.

ఇన్నాళ్లూ తెల్లవాళ్ల ప్రభుత్వము గదా మనలను పాలించేది. అది ఏంచేసిందో తెలుసా! బళ్లను గ్రాంటు బడులనీ, మునిసిపాలిటీవనీ, గవర్నమెంటువనీ, అనేకరకాలుగా ఏర్పాటు చేసింది. ఈబళ్లలో చదువులు చెప్పే పంతుళ్లకు కూడా, గవర్నమెంటు బడిలో చదువు చెపితే ఎక్కువ జీతం, మునిసిపాలిటీ బడిలో నయితే కొంచెం తక్కువ జీతం, గ్రాంటు బడులలో నయితే, మరీతక్కువ జీతాలు ఏర్పాటు చేసింది. పైగా అందరూ కలసి సంఘాలు కూడా పెట్టుకో కూడదన్నారు. ఇలాచేయటం వల్ల విద్య ఎంతో తక్కువయింది.

మీరు ముగ్గురు సోదరులనుకో. మీ అమ్మ, మీ పెద్దన్నయ్యకి వంటయింట్లో కూర్చోబెట్టి, పప్పూ, పులుసు, కూరవేసి భోజనం పెట్టడం; చిన్నన్నయ్యకి, వరండాలో కూర్చోబెట్టి కూర, అన్నం వేసి పెట్టడం; నీకు బయట అరుగు మీద కూర్చోబెట్టి అన్నం, పచ్చడి వేసి పెట్టడం, చేసిందనుకో! అప్పుడు నీవు ఏమంటావు? అమ్మా! నీవు మమ్ములనందరినీ, ఒకే విధంగా కని, పెంచావుగదా! మాకు అన్నాలు పెట్టేటప్పుడు

# పంతుళ్ల కష్టాలు!!

మాత్రము యీలాంటి తేడాలు ఎందుకు చేస్తున్నావు? అని అడుగు తావుగదూ. అలాగే పంతుళ్లు కూడ ఒకేచదువు చెపుతున్నాము గదా! మాకు జీతాలు యివ్వ టంలో యీ తేడాలు ఏమిటి? ఇలా చేయటం వలన, మాలో మాకు విరోధాలు కలుగవా? విద్యకుంటు పడదా? అని అంటున్నారు.

పాపం, పంతుళ్లకు జీతాలెంతో తెలుసా? ధరలు చూడు! హను మంతుడి తోకలాగా ఎలాపెరిగి పోయాయో! బియ్యం రూపా యికి శేరుకూడ దొరకటం లేదు గదా! చొక్కాగుడ్డ గజము రెండు రూపాయల కయినా దొరికేట ట్లున్నదా? లేదు. పంతుళ్లజీతాలు మాత్రం, గొర్రెతోకలాగే ఎదుగూ, బొదుగూ లేకుండా యున్నవి. అందుకే మన పంతుళ్లు ధరలకు తగినట్టుగా, కనీసం యాబది రూపాయలకు తక్కువ వుంటే పొట్టనిండదంటున్నారు.

బాలా! పాపం, పంతుళ్లు మీ కోసం, ఇల్లిల్లూ తిరిగి, బడికి పిల్లలను పిలుచుకు రావటంలేదు? బళ్లో మీకు ఆటలు, పాటలు, చదువు చెపుతున్నారు. కుట్టుపని, రాట్నము వడుకుట నేర్పుతు న్నారు. మీ యింటిదగ్గఱ, మీ తండ్రి మిమ్ముల్లను ఎట్లాచూస్తుం టాడో, బడిలో పంతులు అలాగే మీకు ఏకష్టం రాకుండా చూస్తు న్నాడు గదూ! అందు చేత మనం పంతుళ్ల కష్టాలు తీరేటట్లు చూడొద్దూ.

పరాయి ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వాలు వచ్చాయి. ఐనా, పంతుళ్లు యిలాగే కష్టాలు పడుతూ యుండాలసిందేనా? వారంతా కలసి సంఘాలు పెట్టు కొన్నారు. సభలు చేస్తున్నారు. బడులన్నీ సర్కారు క్రిందికి తీసు కొని ఒకేచదువు చెప్పే పంతుళ్లకి సమాన జీతాలుండాలనీ, సంఘాలు పెట్టుకొనే హక్కు వుండాలనీ

అడుగుతున్నారు. మహాజర్లు, ఇలి గ్రాములు ప్రభుత్వానికి పంపుకుంటున్నారు.

బాలా! మన పంతుళ్లకు మనం సహాయపడొద్దూ? మహాజర్లు మన తండ్రుల చేత పెట్టించి ప్రభుత్వానికి పంపండి! చందాలు వసూలు చేసి పెట్టండి! బాల సంఘాల ద్వారా, వీళ్ల కష్టాలను తీర్చాలనీ, సభలు, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి, పత్రికలకు పంపండి!

రామరాజు నరసింహారావు

(పొందుగల)





# బిటాకేఫిన్

(తలనొప్పి బిళ్లలు)

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లునొప్పి, నిద్రలేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టు నొప్పులు, ఆలసట వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

**పొట్లం 3 బిళ్లలు 1 అణా.**

స్టాకిస్టులు: దాదా అండ్ కంపెనీ, పి. టి., మద్రాసు.

అన్ని చోట్ల దొరకును.

*Stockists* :—M/S DADHA & CO P. T. MADRAS.

*Manufactured by*—**BOMBAY TABLET MANUFACTURING CO.,**

Post Box No. 2092, BOMBAY 2.


**తెలుసా**

పాలు తాగితే మంచిది. న్యూజిలాండులో మనిషి 56 ఔన్సుల పాలు తాగుతాడు; ఆస్ట్రేలియాలో 47 ఔన్సులు, డెన్మార్కులో 40,- ఇంగ్లాండు 39,- కాని ఇండియాలో 7 ఔన్సులు మాత్రమే!

సంపాదన: ఖళ్ళ పుల్లపురాజు (పెద్దాపురం)

# గీతలతో బొమ్మలు

బాలా!


చిన్న చిన్న గీతలతో బొమ్మలు ఎంచక్కా వెయ్యొచ్చు. మచ్చుకి ఇదుగో కొన్ని బొమ్మలు.



పిల్లి



కుక్క



పిట్ట



ఎలుక



కప్ప




చేప



సూర్యుడు ఉదయించడం

సంపాదన: రవణ (శ్రీకాకుళం)




కానన్ ష్మిడ్ కు

వేలూరి శివరామశాస్త్రి

అనుసరణం

# గంట

గొల్ల కిట్టమ్మ అడవిలో ఆవులు మేపుతూ ఉండేవాడు. ఆమందలో ఏ ఆవుమెడలో చూచినా ఒక గంటో, మువ్వో బాణిగో వేలాడుతూ ఉంది.

ఆ ఆలమందలో ఒక అందమైన ఆవు ఉంది. కిట్టమ్మ దానికి 'కామమ్మ' అని పేరుపెట్టుకున్నాడు. కామమ్మ అంటే కామధేనువు. దాని మెడలో మంచి బాణిగె ఒకటి ఉంది. దాని మోత టింగు టింగుమంటూ ఒకకోసెడు దూరం దాకా వినబడుతూ ఉంటుంది.

ఒక కొత్తవాడు ఆదారే పోతూ అందమైన ఆ ఆవును చూచి- 'అబ్బాయీ బలే బాణిగె! దీని వెల ఎంతుంటుందో?' అని అన్నాడు.

'రెండు రూపాయలు' అని కిట్టమ్మ చెప్పాడు.

ఓశ్. ఇంతేనా? నేను పది రూపాయ లిస్తాను.' అని ఆకొత్త వాడన్నాడు.

కిట్టమ్మ వెంటనే ఆవు మెడలోని తోలు పట్టీ వదులు చేసి ఆ బాణిగె ఊడదీసి ఇచ్చేడు. ఆకొత్త వాడు తన కొంగునుండి విప్పి పది రూపాయలు లెక్కపెట్టి కిట్టమ్మ చేతిలో పోశాడు.

ఆకొత్తవాడు దొంగ. ఆ ఆవు ఎప్పు డివతలికి వస్తుందా ఎప్పుడు

తోలుకుని పారిపోదామా అని పొదల చాటున పొంచి కూచున్నాడు.

కామమ్మ ఆ అడవిలో ఏవైపుగా పోయి మేస్తూందో కిట్టమ్మకు ఇప్పుడు తెలియడం లేదు! ఎంచేత? దాని మెడలో బొణిగె లేదుగా! అదే గనుక ఉంటే అది టింగు టింగుమనేది. ఆచప్పుడును బట్టి అది యెక్కడ ఉన్నా కిట్టమ్మకి తెలిసేది.

కామమ్మ మేస్తూ మందకు చాలా దూరంగా పోయింది. ఆ కొత్తవాడి పన్నాగం పండింది. వాడు మాటాడకుండా దాన్ని తోలుకొని చక్కాపోయాడు.

"ఎక్కువ కొడంబడు నేర్పాటులోన
తక్కుడి కలదని తలంపులోన."

★

ii

పొద్దు వాలింది. ఆలమంద ఇంటికి మళ్లింది. సగం దూరం వచ్చాక కిట్టమ్మ మంద నంతా ఒకసారి చూచుకొన్నాడు. కామమ్మేది?

దాపలా వెలపలా వెతికాడు. "కామమ్మా!" అని బిగ్గరగా అరిచాడు. పొదలలో కళ్లు పెట్టి చూచాడు. అది యెక్కడా కన బడలేదు.

వాడికి ఏడుపు వచ్చింది. కళ్లు ఉబ్బినై. మొహం అంతా ఎఱ్ఱబడ్డది. వాడు అలా యేడుస్తూనే జరిగిన దంతా తలిదండ్రులకు చెప్పుకున్నాడు. వాళ్లు తెల్లబోయారు. వాడు ఎత్తుకో పోవడానికే ఊహించుకొని పదిరూపాయిలు నాచేతిలో పెట్టాడని నేను కనిపెట్టలేక పోయానని కిట్టమ్మ మొత్తుకున్నాడు. అప్పుడు వానితండ్రి ఇలా అన్నాడు. ఆదాంగ నిన్ను మోసగించినట్లే పాపం కూడా మనను మోసగిస్తుంది. అది యేదో లాభం చూపి మన మతి మారుస్తుంది. మనం దాని వలలో పడిపోతాం క్రమ క్రమంగా పాడైపోతాం. నీవుదానికి నీవేలు చూపించావో అది కేలు మింగిందే. ఇదిగుర్తుంచుకో:-

రవ్వంత చెడ్డలో వ్రాలితివేని
కొండంత మంచికిఁ గొందువుహాని

★

iii

కిట్టమ్మ తల్లి ఇలా అన్నది. మన తాత ముత్తాతలనాటి నుండీ ఆవు మెడలో గంటకట్టే ఆచారం ఉంది.

దీనివల్ల ఎంత మేలు ఉన్నదో నీకు తెలియదా?

'ఆ రూపాయలు చూచేసరికి నా కళ్లు చిరతలు కమ్మెన్! అవి ఊరికే ఒళ్లోవొచ్చి పడుతున్నట్లనిపించింది. అదీకాక గంటవల్ల పాలు ఎక్కువ ఈయదుగా! కాబట్టి దీనివల్ల ఉపయోగంలేదు. ఇది దండుగ అని తోచింది. కాని ఆవు కనబడక పోయేసరికీ ఆరేరే గంటవల్ల ఎంత ఉపయోగం ఉందిరా అని గుండెల్లో తెలిసొచ్చింది.' అని కిట్టమ్మ అన్నాడు.

'మంచిది. ఇప్పుడైనా తెలిసినందుకు సంతోషం! తెలివితక్కువ వాండ్లు వలలో పడటం ఈ మోస్తరే. పాత ఆచారాలు పనికిరానివి అని అనేవాళ్లు తమకు అవిఅనుభవం లోకి వచ్చిన తరువాత పస్తాయిస్తారు. మన తాతలూ ముత్తాతలూ మంచి అనుభవాల మీదనే ఈ ఆచారాలు పెట్టారని తెలుసుకుంటారు.' అని కిట్టమ్మ తల్లి అన్నది.

**తొంటటి వాడుకల్ తొలగింపబోకుము**
**వలసిన మేలు కావలెనేని నీకు.**

★

# గొర్రెల మంద

చింతడు కొండమీద గొర్రెలు కాస్తూ కాస్తూ ఒక చెట్టుక్రింద రాతి బండమీద కూచున్నాడు. కొంచెంసేపు అలాకూచునే సరికి వానికి కునికిపాట్లు రావడం మొదలు పెట్టినై. ఆకునికిపాట్లలో వానితల ముందుకు ఒరిగింది. వాడికి గబాలున మెలకువ వచ్చింది. వాడు ముందుకు పడకుండా తల వెనుకకు లాక్కున్నాడు.

వానికి దాపుగానే మేస్తున్న పొట్టేలు చింతడి తల ముందుకూ వెనుకకూ ఊగడంచూచి తన కాపరి తనను డీకొట్టడానికి రమ్మని సైగచేస్తున్నాడని అనుకొని వెనుక వెనుకకు వెళ్లి ముఖం భీకరంగాపెట్టి లగువు తీసుకుంటూ వస్తూంది. అప్పుడు చింతడు కళ్లువిప్పి చూచాడు. వాడికి బాగాకోపం వచ్చింది. గబాలున లేచాడు. దాని రెండు కొమ్ములూ పట్టుకున్నాడు, అటూ ఇటూ తిప్పాడు, పోముండా అని క్రిందికి తోసివేశాడు. అది దొర్లుకుంటూ దొర్లుకుంటూ పోయి కింద అగాధంలో పడ్డది.

మిగతా గొర్రెలన్నీ ఆపోట్టేలును చూచి దాని మాదిరిగా కిందికి ఉరికినై. అన్నీ దొర్లి దొర్లి ఆ అగాధంలో పడి దారుణంగా చచ్చి పోయినై.

అప్పుడాచింతడు జుట్టు పీకుకుంటూ మొర్రో మొర్రోమని ఏడ్చాడు,

కోపంబు వశపర్చుకోలేని వాడు
కోపాననే వంతగొను నొకనాడు,

★

ii

ఆకొండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల వాళ్లకందరకూ ఆగొర్రెల బలవన్మరణం చాలా చింత కలిగించింది. ఒకముసలి గొల్లవాడు ఒకనాడు తనపిల్లలకు ఈకథను దృష్టాంతంగా తీసుకుని చెప్పాడు.

దగ్గర పట్నంలో తిరునాళ్లు, సంతా సంబరమూ జరుగుతూంది. ఆగొల్లవాని కొడుకులు ఆపట్నానికి పోయి అక్కడి వేడుక లన్నీ చూచి ఆపైని అక్కడ గొల్ల భాగవతం కట్టిగావాలని సంబరపడ్డారు. కాని ఆ ముసలి వాడు అందుకు ఇష్టపడక – 'ఇంత పెద్ద సందడిలో అనుకోని గలభాలు జరుగుతవి. మీకు ఆట పాట వచ్చినా మాయా మర్మాలు ఏమీ తెలియవు. మిమ్మల్లిని మేకలతో పాటు పెంచాను. మీరు పోతే ఉన్నమంచి పోగొట్టుకొని లేనిసెబ్బరతో మీరు తిరిగి రావచ్చు. కాబట్టి మీరు ఆదేశకు వెళ్లకండి.' అని చెప్పాడు.

చాలామంది అక్కడికి వెళుతున్నారే! వాళ్లందరూ ఇలా చెడిపోయేవాళ్లేనా? అని పిల్లలన్నారు.


'ఆ చాలామంది పడుచువాండ్లు తిరునాళ్లకు వెళ్లి తమ పరువు మర్యాదలూ ఆరోగ్య అమాయికతలూ కోలుపోతారు. మీరుకూడా అటువంటి వాండ్లను చూచి మంచిగుణాలు కోలుపోవడం నేర్చుకుంటారా? మీరు ఆకొండమీది గొర్రెలచందమయి పోతారు జాగ్రత్త! ఒక పొట్టేలు కిందికి దూకిందని తక్కిన గొర్రెల మందంతా దూకింది. ఈ సంగతి మీకు తెలుసు. గొర్రెలు తెలివి మాలిన జంతువులని మీరంటారు. మీరు వెలగబెట్టిందేమిటి? వాళ్లు వెళ్లారు కాబట్టి మేమూ వెడతాం, వాళ్లు చెడ్డారు కాబట్టి మేమూ చెడతాం అని అనడం గొర్రెలు చేసిన పనికంటె తెలివిగల పని కాదు. అలా అనేవాడు అంతకంటె అధముడు.'

పదుగురు గోతిలో, బదుదురు గాక
నీకేల గోతి[illegible]

# గాండిద కథ



ఏరా! ఎందుకురా అలా నవ్వుతున్నావ్?
మీరు నిన్న చెప్పిన గాడిద కథ జ్ఞాపకం వచ్చింది సార్! హా! హా...
అయితే అది నువ్వింకా మరచిపోలేదన్న మాట!
అవునండి! ఎప్పుడు గాడిదను చూసినా మీరు జ్ఞాపకం వస్తున్నారండి!
అలాగటూ!
కాదండి! ఎప్పుడు మిమ్మల్ని చూసినా గాడిద జ్ఞాపకం వస్తోందండి!
బాపు



బాలల్లారా!

ఈ పైబొమ్మలో ఒకమాయ రాక్షసుడు ఒక—— ——రూపంలో వున్నాడు. ఆ—— ——యొక్క—— —— —— ——వాని కళ్లు! ఆ—— —— యొక్క —— —— ——వాని నోరు! ఆ నోరు తెరచుకొని అందులోనికి ఎవరైనా అల్లరి పిల్లలు జొరబడితే అమాంతంగా నోరు మూసివేసి మింగేయాలని చూస్తున్నాడు.

ఈ సంగతి తెలియక, పాపం ఇద్దరుపిల్లలు ఆ—— ——ని చూచి లోపలికి వెళ్ళాలని పరుగెత్తారు. అది వాళ్ళ అమ్మచూచి, పిల్లలిద్దరూ ఆ రాక్షసుడి నోటిలోనికి దూరకుండా, వాళ్లు మరి పరుగెత్తలేకుండా ఉండేటట్లు వాళ్లని రెండు—— ——గా మార్చేసింది.

గీతలున్న చోట్ల ఏమి అక్షరాలు వుండాలో బొమ్మచూచి పూర్తి చేయగలరా? జవాబు ఈ సంచికలోనే వుంది. వెతకండి.

—నానా—

**తెలుసా**

చిన్నపిల్లల చదువుకి అమెరికాలో ఒక్కొక్క పిల్లకి రూ 16-4-0 ఖర్చు చేస్తారు. ఇంగ్లాండులో 9 రూ|| చొప్పున ఖర్చుచేస్తారు-కాని మన ఇండియాలో ఒక్కొకపిల్లకి రెండణాల చొప్పున ఖర్చుచేస్తారు! చూశారా ఎంత తేడావో! సంపాదన: బళ్ల పుల్లపరాజు(పెద్దాపురం)



# ఒక్కరోజు పుణ్యం

రచన : మాస్టర్ భరణి అమ్మ పి. భానుమతి

అనగా అనగా ఒకవూర్లో, ఒక యింట్లో ఒక బ్రాహ్మణుడు వుండేవాడు. ఆబ్రహ్మణుడు చనిపోయినదాక చాలా పాపాలు చేశాడు. చనిపోయే ముందు ఒక్క పుణ్యం చేశాడు. అది అతను కావాలని చేసిందికాదు. తనదగ్గిర ఒక ఎద్దు చావటానికి సిద్ధంగావుంది. తిండిలేక ఎముకలు బయటకొచ్చి, దాన్ని వూరికే తను చంపడం ఎందుకని పక్కయింటి బ్రాహ్మడికి దాన్నిచ్చేశాడు వూరికినే. ఈపాపాలు చేసిన బ్రాహ్మడు చనిపోయాడు. వెంటనే యమభటులు వచ్చారు. 'ఎవరుమీరు' అన్నాడు బ్రాహ్మడు. "మేము యమభటులం! నిన్ను తీసికెళ్లడానికి వచ్చాం! నీవుచాలా పాపాలు చేశావు, నిన్ను నరకంలో పారేస్తాంరా!" అని అతన్ని లాక్కెళ్లిపోయి యముడి ముందర నిలబెట్టారు. పాపాలు చేసిన బ్రాహ్మణుడు చాలా ధైర్యస్తుడు. అందువల్ల భయపడకుండా ధైర్యంగా నుంచున్నాడు.

యముడు బ్రాహ్మణ్ణి చూచి "ఓబ్రాహ్మడా నీవు బ్రతికినన్నాళ్లు చాలా పాపకార్యాలు చేశావు. కాని నీవు చనిపోయే ముందు ఒక్క పుణ్యంచేశావు. అదేమిటంటే నీవు ఒక ఎద్దును ఒక బ్రాహ్మడికి దానంచేశావు. ఆఎద్దు చనిపోయి స్వర్గం చేరుకుంది. నీవు చేసిన ఆపుణ్యానికి ఆ యెద్దువచ్చి ఒకరోజు నీ ఆధీనంలోవుండి నీకేం కావాలన్నా చేస్తుంది. తర్వాత మళ్లీ నీవు నరకం అనుభవించవలసిందే! యీ ఒక్కరోజు మాత్రం నీకేంకావాలని అడిగినా ఆ యెద్దు

నీకోర్కెలు తీరుస్తుంది, యిష్ట మేనా?" అని యముడు బ్రాహ్మణ్ణి అడిగాడు.

బ్రాహ్మడు సరేనన్నాడు. వెంటనే ఎద్దు వచ్చేసింది. ఘణఘణ గంటల శబ్దంతో పెద్దపెద్ద కొమ్ములు ఎత్తుగా లావుగా చూట్టానికి చాలా భయంగా వుండేది. బ్రాహ్మడు ఆ ఎద్దును చూచి ఆశ్చర్యపోయాడు. తను పెంచిన ఎద్దేనా యిది! అరె! ఎంతలావుగా అందంగా తయారయింది! తన దగ్గిరవున్నప్పుడు చావటానికి సిద్ధంగావుండేది. అన్నట్లు అది ప్పుడు స్వర్గంలో వుంటోందికదూ; అందుకని అంత బాగుంది అనుకున్నాడు బ్రాహ్మడు. ఇంతలో ఎద్దు "ఏమిటయ్యా బ్రాహ్మడా సందేహిస్తున్నావ్. నీవు నావీపు మీద ఎక్కి కూర్చొని నీ కేంకావాలో అడుగు. కన్నుమూసి కన్ను తెరిచేలోగా చేస్తాను" అంది ఎద్దు పౌరుషంగా. బ్రాహ్మడు సంతోషించి చెంగున ఎద్దు వీపుమీద ఎక్కి దర్జాగా కూర్చుని అదురు బెదురు లేకుండా "ముందు యీ యమధర్మరాజును చంపేసేయ్!" అనడమే తడవుగా కొమ్ములు ముందుకు పెట్టి ఒక్క గంతువేసి యముడి మీదికి దూకింది ఎద్దు! యముడు కుయ్యో మొర్రో అనుకుంటూ సింహాసనం వదలిపెట్టి పరుగో పరుగు! ఇల్లా జరుగుతుందనుకోలేదు యముడు. పాపం తలవని తలంపుగా జరిగిన



యీ ఎద్దు భయానికి ఎక్కడి వాళ్లక్కడ పారిపోయారు. ఎద్దు యముణ్ణి వదలిపెట్టకుండా తరుము తోంది. ఈగొడవలో ఎద్దు పరు గెత్తిరావడం చూచి యముడి వాహనం దున్నపోతు హడలెత్తి అదో మూలకు పరుగెత్తింది. యముడు ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకుని పరుగెత్తి పరుగెత్తి సత్య లోకం పోయాడు. తర్వాత కైలా సం వెళ్లాడు. అక్కడ శివుడు తన వల్లకాదు విష్ణుమూర్తి దగ్గిరికి వెళ్తే అక్కడ వ్యవహారం ఏదో తేల్తుంది, అని చెప్పాడు. అక్కడ నుంచి పాపం యముడు స్వర్గానికి పరుగెత్తాడు. వెనక్కి తిరిగిచూస్తే ఆ ఎద్దు ఇంకా దగ్గరకు పరుగుత్తు తోంది! "బాబోయ్ బాబోయ్!" అని ఒక్కసారిగా నురుగులుకక్కు కుంటూ వెళ్లి యముడు విష్ణు పాదాలమీద పడ్డాడు. విష్ణు సంగ తేమిటి అని అడిగేడు. యముడికి నోట మాట రాలేదు, నురుగు తప్ప. ఇంతలో బ్రాహ్మడు, ఎద్దు వచ్చారు. బ్రాహ్మడు విష్ణుమూర్తికి సాష్టాంగ పడ్డాడు. విష్ణువు బ్రాహ్మ ణ్ణడిగాడు సంగతేమిటని. అతను జరిగినదంతా చెప్పాడు. ఈలోపుగా యముడు కొంచం తేరుకున్నాడు. యముడు చెప్పిన గడువు అయి పోబోతుంది. మరికొన్ని ఘడియలు మాత్రం వుంది యముడికి. బ్రాహ్మడి మీద పట్టరాని కోపం పళ్లుపటపట కొరుకుతూ పద, యమ లోకానికి నిన్నేంచేస్తానో చూడు అన్నాడు. బ్రాహ్మడు ఆమాటలు లక్ష్యపెట్టకుండా "నేనురాను" అన్నాడు. రాకపోతే యీడ్చుకపోతా నన్నాడు యము డు. "నేనురాను నన్ను నీవు తీసు కెళ్లలేవు. నేను చేసిన ఒక్కరోజు పుణ్యం నన్ను స్వర్గానికి తీసుకొ చ్చింది. మళ్లీనాకు నరకం లేదు" అన్నాడు బ్రాహ్మడు. యముడు తెల్లబోయి విష్ణువువంకచూచాడు. విష్ణువుకూడా నవ్వుతూ నిజమే, ఏవిధంగానైనా ఒక్కసారి స్వర్గం వచ్చిన వాడికి మళ్లీ నరకం లేదు. అన్నాడు. బ్రాహ్మడు సంతోషా నికి మేర లేదు. యముడు విష్ణువు

దగ్గిర శెలవు తీసుకొని తన అవివేకపు పనికి చింతపడుతూ బయలుదేరాడు. మొదట్లో ఎద్దు వుందేమో అని చూచాడు. అది దానిగడువు అయిపోయినందువల్ల గోలోకానికి వెళ్లిపోయింది. బ్రతుకు జీవుడా అని యముడు తనలోకానికి వెళ్లిపోయాడు. బ్రాహ్మడు విష్ణుసాన్నిధ్యంలో చిరకాలం హాయిగా వున్నాడు. చూచారా! పిల్లలూ బ్రాహ్మడి ఉపాయం. ఒకరోజు పుణ్యంతో అంతలావు యమధర్మరాజును మంచినీళ్లు త్రాగించాడు బ్రాహ్మడు. తెలివైన వాడు కాదూ!

రాజు

(తిప్పిచూస్తే)

బొమ్మ : చక్రా-బ్రహ్మానందం

(పాలకొల్లు)





నవ్వా

(తిప్పిచూస్తే)

సంపాదన : ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియానుండి.

## గడ్డంమీద పందెం

బాలలూ!

వేణు, రాఘవ అని ఇద్దరుస్నేహితులు రాజమండ్రీలో చదువుకుంటూ ఉండేవారు.

"ఒక రోజున, నిడదవోలులో నానాసాహెబుగారికి గెడ్డం ఎంత ఉంటుదో చెప్పుకోవాలి" అని పందెం వేసుకొన్నారు. వేణు జానెడు ఉంటుంది అన్నాడు. రాఘవ బారెడు ఉంటుంది అన్నాడు. ఈపందెంకోసం యిద్దరూ కలిసి 2 రూపాయిలు ఖర్చుచేసుకొని, నిడదవోలు వెళ్ళి, నానాసాహెబుగారిని చూచేటప్పటికి ఆయనకు గెడ్డమేలేదు! హా హా హా హా చూచారా? ఇద్దరూ ఓడిపోయారు!

రచన: నూరంపూడి రామచంద్రరావు
తాడేపల్లిగూడెం.







లివర్ & స్ప్లీన్ వ్యాధులచే బాధ పడుచు, యితర ఔషధములచే నివారింపబడజాలని శిశువులు వేలకొలది, యీ అద్భుతఔషధరాజముచే రక్షింపబడిరి.

జమ్మి వెంకట-
రమణయ్యగారి


# లివర్ క్యూర్

జమ్మి వెంకటరమణయ్య గారి 'లివర్ క్యూర్' ప్రసిద్ధిగాంచిన వైద్యులు దీనిని వైద్య శాస్త్రములలోకెల్ల నొక విజయోత్సవముగా శ్లాఘించుచున్నారు.

[illegible]

జమ్మి వెంకటరమణయ్య & సన్సు
1/1, బ్రాడీస్ రోడ్డు, మైలాపూర్, మద్రాసు.

బ్రాంచీలు: బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగళూరు, [illegible]పల్లి విజయనగరములందు కూడ ఆఫీసులు గలవు.




# ఈ బొమ్మలు పూర్తిచేయి

బాలా!

ఈ గళ్ళ బొమ్మ చూడు:

★




★

రెండు గదులలో రెండు ముఖాలు రాసి వున్నాయి. మిగిలిన ఖాళీ గదులలో అటువంటి ముఖాలే పూర్తి చేయగలవా? పూర్తిచేసిన తరువాత మాకు పంపనక్కరలేదు.




[రచన: మం. ఇందిర, సౌభాగ్యనికేతనము, కాకినాడ]

అనగా అనగా ఒక ఊరు. ఆ వూళ్లో ఒక కోమటి వుండేవాడు. అతడు చాలా గడుసు వాడు. అతడికి గొప్పభాగ్యము లేకపోయినా ఒకమంచి పాడిగల ఆవు వుండేది.

ఒకరోజున ఆతడికి పెద్దజబ్బు చేసింది. ఎన్నిమందులు వాడినా జబ్బు కుదరలేదు. పిదప దేవుని మీద భారం వేసి తనకు జబ్బు కుదిరితే ఆవునిఅమ్మివేసినడబ్బుతో దేవునికి దీపారాధన చేయిస్తానని మ్రొక్కుకొన్నాడు.

తన అదృష్టమువల్లనో, దేవుని దయ వల్లనో జబ్బుకుదిరింది. దేవునికి మ్రొక్కు చెల్లించ వలసి వుంది. ఆవుని అమ్మి వేసినచో మరొక దానిని కొనుటకు తనకు ధనము లేదు.

అతడు బాగా ఆలోచించేడు. ఒకయుక్తి తోచింది. వెంటనే లేచి తన ఆవుతోబాటు ఒకపిల్లిని తెచ్చి రెండింటినీ సంతకు తీసుకొని పోయాడు. "ఆవు ఖరీదొక పావులా, పిల్లి ఖరీదు రెండువందల రూపాయలు. రెంటినికలిపి అమ్మెదనుగాని విడి విడిగా అమ్మను" అని ప్రకటించేడు. పావులా విలువ చేయని పిల్లి వెల రెండు వందల రూపాయిలేమి? రెండువందలు ఖరీదుగలఆవు పావులాయేమి? పిచ్చి వాని వలె నున్నాడని చాలమంది


వెడలి పోయిరి. అప్పుడొక బేరగాడువచ్చి, ఆవు ఖరీదే రెండు వందలని యెందుకు వూహించుకోకూడదు? అని ఆలోచించి, ఆ పైకము చెల్లించి ఆజంతువులను తీసుకొని పోయాడు.

అవుని అమ్మిన సొమ్ములో గదా దేవునికి దీపారాధన చేయుట! వెంటనే నాల్గణాల ఖర్చుతో మ్రొక్కు తీర్చుకొని, మిగిలిన రెండువందలతో మరొక ఆవుని కొనుక్కొ గలిగేడు. ఈయుక్తి బాగున్నదా? లేదా?

# చుక్కల్లో గజదొంగ!

బాలా!

చూశావా ఈ అబ్బాయి ఎలాగ పరుగెత్తుతున్నాడో!



ఈ అబ్బాయిని ఒక గజదొంగ తరుముతున్నాడు. ఆదొంగ మీాద 46 అంకెల వలవేశాను. ఆ అంకెలను గీతలతో కలిపి, ఆదొంగని పట్టుకో.

రచన: గరికిపర్తి సుబ్రహ్మణ్యం (రాజమండ్రి)

# నా కథ

తయారు చేసినవారు:

వేమరాజు సుభద్రాదేవి


నా పేరు 'బాల.' రెండు సంవత్సరాల క్రితం చెన్న పట్నంలో నేను పుట్టేను. మా నాన్న పేరు రాఘవరావుగారు. మా అమ్మపేరు కామేశ్వరి. పుట్టిపుట్ట గానే నన్ను దేశంలోని బాల బాలి కలందరితో పరిచయం చేసుకోమని పంపిచారు. నెలనెల మద్రాసులో బయలుదేరి అన్నివూళ్లకీ వెళ్లి తెలుగు బిడ్డలందరినీ కలుసుకొని వారితో ఆడుతూ పాడుతూ కులాసాగా కాలం గడుపుతుంటాను. నా పేరు 'బాల' అని బాలలు మాత్రమే కాదు నన్నాదరించేది; మళ్లీ పసితనం అనుభవిస్తోన్న తాతలు, అవ్వలు కూడా నా స్నేహంకోసం తహతహలాడిపోయే వారు. వేళకినన్ను ఆయా స్నేహితుల ఇండ్లకు చేర్చడంలో తపాలా వాళ్లు చాలా శ్రద్ధవహిస్తున్నారు. నెలనెలా నన్ను అలంకరించుకొని దేశంలో ఉండే అన్నలు, తమ్ముళ్లు, అక్కలూ, చెల్లాయిలూ అందరూ రకరకాల ఆభరణాలు (వ్యాసాలు) పంపుతునే ఉన్నారు. మా అమ్మ నాన్న అవిఅన్నీ తీసుకొని అందులో ఏవిమంచివో ఏరి నాకు అలంకరించి మళ్లీనెలలో అందరి దగ్గిరకీ నన్ను పంపుతారు. నెలానెలా నేను దేశ సంచారానికి వెళ్లేటప్పుడు ఒకసారి వేసుకొన్న దుస్తులు, ఆభరణాలు మరొకసారి వేసుకోనక్కరలేకుండా సరికొత్తవి, మజా మజా అయినవి ధరించి వెళ్లుతుంటాను. నా అలంకారం చూచి, నా అందం చూచి, నా ముదుపల్కులు చూచి నాతో

గాఢస్నేహం చేసిన వాళ్లు లక్షల కొలది ఉన్నారంటే అదినిజం. ఒకప్పుడు అనుకున్న వేళకు నేను రాకపోతే బెంగపెట్టుకున్న పిల్లలు దేశమంతటా ఎందరో ఉన్నారు.

నేను చిన్న పిల్లనికదూ! అందుకని తప్పిపోకుండా ప్రతీ వూళ్లోను ఉండే తపాలా వాళ్లు నాకు సాయం వచ్చి నన్ను ఎవరు (చందాలుకట్టి) పిలుస్తారో వారింటికి జాగ్రత్తగా తీసుకో వెళ్లుతో ఉంటారు. అప్పుడు ఆ ఇంట్లో ఉండే అందరికీ అల్లారుముద్దుగాఉంటూ ఆడుకుంటూ ఉంటాను.

ఆగస్టు 15 తేదీని నామూడో పుట్టినరోజు. ఆరోజున నన్ను ఆశీర్వదిస్తూ అనేక మంది ఉత్తరాలు వ్రాశారు. ఇదివరదాకా ఉన్న పాత స్నేహితులకీ, కొత్తమిత్రులకీ మిఠాయి సంచిక వేశారు. మీరంతా తియ్యగా అనుభవిస్తున్నారు. ఈశుభ సమయంలో నన్ను ఆశీర్వదించిన వారందరికీ జోతలు! ఇది ఇప్పటిదాకా జరిగిన నా ఆత్మకథ.






# విచిత్రం!

ఈ అబ్బాయి ఏదో చిత్రం చూస్తున్నాడు. ఏమిటి చెప్మా?

అబ్బాయి తల పైకెత్తేడు. ఆ విచిత్రం ఏదో ఆకాశం మీదవుండి వుండాలి.

అబ్బాయి తల ఇంకాపైకి ఎత్తి చూస్తున్నాడు. ఏదీ?... నాకింకా ఆ చిత్రం కనిపించ లేదే?

ఓహో! ఇదా సంగతి! తుమ్మువచ్చి తలపైకి ఎత్తేడా! ఏమిటో అనుకున్నాను!

★

# ఎలుక వేట!

పూర్వం

పూర్వం పిల్లిదొరగారు ఎలుకను పట్టుకోవాలంటే, దానిమీాదకు దుమికి, పట్టుకొనేవారు.

తరువాత

తరువాత, రాను రాను పిల్లి దొరగారు ఎలుకను చంపుటకు తుపాకులు ఉపయోగించవలసి వచ్చింది.

ఇప్పుడు

ఎలుకలు సామాన్యమైనవా? తుపాకులకు కూడా దొరికేవికావు! అప్పుడు పిల్లిదొరగారు ఏమిచేశారంటే, విమానాల మీాద వెళ్లి బాంబులయుద్ధం ప్రారంభించారు. ఇప్పుడు పిల్లిదొరగారు యాటంబాంబులు కూడా తయారు చేస్తున్నారట!

దానినే పెద్దలు "నాగరికత" అంటారు.

★



# గొలుసు పాటలు

పిడత పిడత

ఏమిపిడత?

లక్క పిడత,

ఏమిలక్క?

వంటలక్క

ఏమివంట?

పిండివంట

ఏమిపిండి?

శెనగపిండి

ఏమి శెనగ?

వేరుశెనగ

ఏమివేరు?

చెట్టువేరు

ఏమిచెట్టు?

జామిచెట్టు

ఏమిజామి?

గులాబిజామి

ఏమిగులాబీ?

ఎరుపుగులాబీ

ఏమి ఎరుపు?

'బాల' ఎరుపు

ఏమిబాల?

మిఠాయిబాల!

రచన : సూరంపల్లి చిన్నఅప్పలరాజు

(విజయనగరం)

## స్వరాజ్యం

పువ్వో పువ్వు!

ఏమి పువ్వు?

మందార పువ్వు.

ఏమి మందార?

ముద్ద మందార.

ఏమి ముద్ద?

వెన్న ముద్ద.

ఏమి వెన్న?

ఆవు వెన్న.

ఏమి ఆవు?

చుక్క ఆవు.

ఏమి చుక్క?

పాల చుక్క.

ఏమి పాలు?

రాజ్యం పాలు.

ఏమి రాజ్యం?

స్వరాజ్యం.

రచన: పి. శ్రీహరిరావు,

(తంగుడుబిల్లి)

## ట్రాంకార్

ప్రతి ప్రతి
ఏమిప్రతి?
ఆసుప్రతి
ఏమి ఆసు?
కళవరాసు
ఏమికళవరు?
నల్లకళవరు
ఏమినల్ల?
కారునల్ల
ఏమికారు?
ట్రాంకారు

బి. వి. వి. ఎస్. రామచంద్రరావు
(భీమునిపట్నం)

## ఏనుగ్గి

కన్నెపిల్ల
ఏమికన్నె?
దూడకన్నె
ఏమిదూడ?
కోడెదూడ
ఏమికోడె?
నిప్పుకోడె
ఏమినిప్పు?
అగ్గినిప్పు
ఏమి అగ్గి?
ఏనుగ్గి

రచన: చెట్టపల్లె రాజారావు (నిడదవోలు)

## వింత మాటలు

నవజీవన
నందసదనం
మారాముదామా
తోపుచేపుతో
గిరితిరిగి
గిలకనుకలగి
ముక్కునొక్కుము
కులములకు
తొల్లితల్లితో
రమకిమర
దుడ్డుకడ్డుదు
మానవవనమా
గిరివిరిగి
దారసరదా
సినీమాకిమానీసి
చెక్కుముక్కుచె
సిరాతోరాసి
తమాషామాత
నలిగిమిగిలిన

సంపాదన: బందా (రాజ్యలక్ష్మి)
(బెజవాడ)

దారివారిదా ?
పాలుపుపాలు ?

సంపాదన: ఇం. శివ[illegible]రావు
(ధవళేశ్వరం)



# బాలల 'బాల'

బాలా!

ఈ బాలలు చూశావా ఎలాగు ఆడుకుంటున్నారో! ఒక చిట్టిబాల చక్రం పట్టుకుంది. ఇంకో పొట్టిబాల పిట్టతో ఆడుకుంటోంది. మరో చిన్నబాల పుస్తకం చదువుతోంది. ఇంకో గానుబాల మొగ్గ వేస్తోంది. అందరు బాలలు కలిసి ఒక **బాల** గా తయారయారు. ఎలాగో చెప్పు. వాళ్ళకి బాల అంటే ఎంత యిష్టమో!


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే

బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడు గారి

**బాలసంజీవిని**

యీయండి

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వివరములకు:


**డా॥ పిల్లా పాపయ్యా పాత్రుడు & బ్రదరు,**

11 దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి: నెం. 7, సారంగపాణి కోవిల్ తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: నెం. 15, పుగశైపిళ్ళై వీధి, తెప్పకోలం

# అగ్గిపుల్లల గారడీ



బాలా !

పొడుగైన అగ్గిపుల్లలను ఈ బొమ్మలోలాగ పేర్చి, అడ్డముగా వున్న రెండుపుల్లలనుపట్టుకొని ఎత్తినచో అవిపడిపోవు! ఏదీ చెయ్యి.

# పోలికలు



సువర్ణరేఖ　　　　సువర్ణముఖి




# నమ్మిక

వేలుడు శంబలపురంలో జన్మించాడు. వేలుడు పుట్టిన ఇంటి ప్రక్కనింట్లో కాలుడు అనే కుర్రవాడు వేలుడి యీడు వాడే వున్నాడు. ఇద్దరూ నేస్తగాండ్లేగాని ఇద్దరికీ గుణాలు వేరు.

తనది కానిది వేలుడు తాకేవాడుకాదు. తనకి చెందనిదాన్ని వేలుడు అందుకునేవాడు కాదు.

కాలుడట్లాకాదు. దొంగతనం చేసైనాసరే ఏదో వొకటి సంపాదిస్తూంటాడు. వాడేది సంపాదించి తెచ్చినా తలిదండ్రులు వద్దనేవారుకారు. అందుచే చిన్నతనాన్నుంచీ వానికి దొంగ అనేది వరఫు పేరైంది.

ఈ ఇద్దరి ఇండ్ల కెదురింట్లో పేదరాసి పెద్దమ్మ పూటకూటి యిల్లుంది. అక్కడికి వచ్చే పోయే వారి సంచుల్లోంచి వీలయినపుడల్లా కాలుడు ఏదైనా చేచిక్కించుకునేవాడు. బయట పడినప్పుడు తన్నులు తినేవాడు. అందుకనే ఆవూరిలో అందరికీ కాలుడు గజదొంగగాడని తెలుసు.

అట్లాగే వేలుడు నమ్మికమైనవాడనికూడ యెరిగిన వారంతా వానిని కొనియాడే వారు. పేదరాశి పెద్దమ్మ కూడాఎప్పుడైనా అప్పచ్చులు చేస్తే

రచన : శిష్ట్లా ఉమామహేశ్వరరావ్

తప్పక వేలుడికి పెట్టేది.

ఇట్లా వుంటుండగా ఓరోజున ఒక గుర్రపు రౌతు కళింగ దేశము నుంచి మహారాష్ట్ర దేశానికి సరుకు లమ్ముకోడానికై పోతూ పేదరాశిపెద్దమ్మ పూటకూళ్ళ యింటిముంగల ఆగాడు. గుర్రము జీనుపై జల్తారు గుడ్డలమూట ఒక వేపున్నది. రెండవవేపు మూటలూ బత్తాయిలూ మొదలయిన పండ్లు న్నాయి.

"నా కాగడానికి వ్యవధిలేదు పేదరాశి పెద్దమ్మా! వాకిట్లో నా గుర్రాన్ని ఎవరైనా పట్టుకొని వుంటే లోపలికొచ్చి మూడు నిముషాలలో భోజనంచేసి వెంటనే పోతాను" అన్నాడా రౌతు.

పేదరాశి పెద్దమ్మ వెంటనే వేలుని పిలుచుకొని వచ్చింది. వేలుడు రాగానే రౌతు చూచి "అబ్బాయి! కొంచెంసేపు నా గుర్రాన్ని పట్టుకొని వుండమ్మా! నేనిప్పుడే వస్తాను. సామానుభద్రం. నీ నమ్మకకు పోతూ నీకో బత్తాయి నిస్తా!" నన్నాడు.

వీధిలో గుర్రముందర కొద్దిగా పచ్చిగడ్డివేసి, కళ్లెము వేలుడిచేతి కిచ్చి రౌతు లోపలికిపోయాడు. వేలుడుపాటపాడుకుంటూ గుర్రము చూస్తూ నుంచున్నాడు. నమ్మక, ప్రేమమనస్సు గలవారికి జంతువులు కొత్తవైనా లొంగుతాయి కామోసు. ఆగుర్రం మేతమేస్తూ మధ్య మధ్య వానిపాటలు ఆలకిస్తున్నట్లుగా చెవుల నాడిస్తుంది.

ఇంతలో అక్కడికి కాలు డొచ్చాడు. "ఓహో వేలుడా! యేమి చేస్తున్నావోయి? ఆ గుర్రమెవరిదోయి?" అన్నాడు.

"ఒక కళింగదేశపు వర్తకు డిప్పుడేవస్తాను చూస్తుండ మని చెప్పి పోయాడోయి!" అన్నాడు వేలుడు.

"ఊరికేనే చూస్తున్నావా?"

"ఆఁ ఊరికే చూస్తుంటే మాత్ర మేమిగాని పాప మాయన ఒక బత్తాయిని ఇస్తానన్నాడు."

"ఆ మూటలలో వన్నీ బత్తాయి లేనా ?"

"అవతలి మూటలోవి బత్తాయిలే!"

"బాగా పండినవేనటోయి? ఏవీ కండ్లార చూడనా్న చూడనీయవోయి!"

"అహాఁ! మనవికాని వాటిని మనం ముట్టుకో కూడదు"

"ముట్టుకోనూ కూడదూ? ముట్టుకుంటేనే మాసిపోతయ్యా? ఎదీ అయినా చూస్తానూ!" అంటూ కాలుడు గుర్రము ప్రక్కకు పోయి మూటలో చేయిపెట్టి ఓ పండు తీసి అటూ యిటూ చూచాడు. "దబ్బ కాయలల్లే ఉన్నాయేమోయి. మంచి నదరుగా వున్నాయి. ఆహా ఇటువంటి పండు తినకుండానా!" అంటూ ఆపండును నోట పెట్టుకుని తోలు తీయ పోయాడు.

"ఛీ! ఏమిటోయి నీవుచేసేది. మొదట చూస్తానన్నావు. తర్వాత ముట్టుకుంటానన్నావు. ఇప్పుడు తింటానంటున్నావు. నా పరంగా యిచ్చిన వాటిని భద్రంగా వొప్పజెప్పాలి. ఆపండు లోనవెయ్యి!" అన్నాడు వేలుడు.

"ఏమో పెద్ద మొనగానివలె మాటాడుతున్నావే! తిరిగి ఇవ్వను పో! ఏంచేసుకుంటావో చేసుకో" అన్నాడు కాలుడు.

"అట్లాగా!" అంటూ వేలుడు దుఢీలున కాలుని చేతితోనిపండును లాక్కొన్నాడు. కాలుడుకోపంతో వేలుని కన్నుపై కొట్టాడు. వేలుడు కంటికి దెబ్బతగిలి కన్ను మూత పడినా, పట్టు వదలక కాలునికి పండీయక కాలుని మూటదగ్గరకు రానీయకుండా నిశ్చలంగా నుంచున్నాడు. కాలుడు లాభంలేదనుకుని కుయుక్తి చేదామనుకున్నాడు.


"నా కెందుకులే ఆ వెధవ పండు ఫో" అంటూ ప్రక్కకు జరిగాడు. వాడి వుద్దేశం వేలుడు ఏమరుపాటుగా నుండంగానే గుర్రపు వెనుక తట్టునుంచి వచ్చి కరిక్కిన పండొకటి లంకించుకుని లఠక్కున పారిపోదామని. కుయుక్తిగాండ్లు తామూ చాలా తెలివైనవాండ్లు

మనుకుంటారు గాని చివరకు కుంక లనిపించు కుంటారు.

కాలునికి పండ్లమీద వున్న ధ్యానంతో గుర్రమేం చేస్తుందా చెయ్యదా అనేది ఆలోచించలేదు. అటు చూస్తున్నట్లుగా, యిటు చూస్తున్నట్లుగా నటించి ఉండిఉండి గుర్రపు వెనక కాళ్ళ వేపునుంచి పండ్లమూట నందుకో పోయాడు.

ఇందాకటి నుంచీ చూస్తూనే వుంది యీగుర్ర మీసంగతంతా. మేతమానేసి చెవులు రిక్కించుకుని వుందో యేమో, కాలుడు తాకగానే వెనక కాలుతో సాచి ఒక్కతాపు తాపింది.

కాలుడి ఎదురురొమ్ముమీద ఆదెబ్బపడ్డదో ఏమో యెగిరి వెళ్లకిలా పేదరాశిపెద్దమ్మ గుమ్మం దగ్గరపడి పెద్దపెట్టున ఏడ్వ నారంభించాడు. ఆ గోలకు లోపల భోజనంచేస్తున్న వాళ్ళంతా దబదబా చేతులు కడుగుకొని బయిటకొచ్చారు. రాతూ వచ్చాడు. ఏమిటి ఏమిటన్నా రందరూ.



ఇదంతా చూచి ఇంకాకొంతమంది కుర్రాళ్ళక్కడకు చేరుకున్నారు. జరిగినదంతా చెప్పాడు వేలుడు. "వానివి కానిదానిజోలి పోయినందుకు తగినశిక్ష అనుభవించాడులే వెధవ" అన్నారు నలుగురూ. ఒక్కరూ కాలునికి సాయంపోలేదు. రాతు వచ్చాడుగదాయని వేలుడు వెంటనే కాలునిలేపి పేదరాశి పెద్దమ్మ యింటి వెనకాల వున్న నీటి గుంటలో వానికి గాయాలన్నీ తుడిచి తన తలమీద కొల్లాయి గుడ్డ సగంచించి కట్లుగట్టి తీసుకొచ్చాడు.

నమ్మిక గలవారికి ధైర్యం వుంటుంది; ధైర్యం గలవారికి దొడ్డహృదయ ముంటుంది.

వేలునికోసం వేచి చూస్తున్న ఆరాతు వానిని చూడగానే "అబ్బాయీ! నీకో కన్నుమీద దెబ్బ తగిలినట్లుందే! ఇదంతా నా సరుకులు కాపాడినందువల్లేనా? బలే కుర్రవాడి వోయి! అయితే ఒకటి బతాయికాదు. ఒక డజను తీసుకో!" అంటూ పండ్లు బయటకు తీశాడు.

"వద్దు వద్దండీ! నేచేసిన పనికి ఒక బత్తాయే యిస్తామన్నారు. అంతే నేగణించింది ఒక్కటే. అన్యాయంగా డజనునాకెందుకూ?" అన్నాడు వేలుడు.

"ఆహా! ఏమిటీ! నీవుమంచి నిజాయితిగల వానివల్లె గూడా నున్నావే! నిన్ను నాతో తీసుకునిపోతే వస్తావూ?" అని అడిగాడు రాతు.

"మా అమ్మనూ నాయన్నూ అడగండి!" అన్నాడు వేలుడు.

"అయితే పోదాం వుండు. ముందీ డజనుపండ్లూ నీవు తీసుకో న్నవి ఈపిల్లలకు పంచిపెడదాం" అని ఆ రాతా పండ్లను అక్కడ నున్నపిల్లలందరికీ పంచియిచ్చాడు. పిల్లలంతా వేలుని తలుచుకుంటూ పండ్లు వలుచుకుని తింటుంటే వేలుడు తనచేతిలోని కాయివలిచి సగంబద్దలు కాలునికి పెట్టాడు. వాడు తలవంచుకొని తింటూ కూర్చున్నాడు. అదిచూచి రాతు వేలుని ఇంకా మెచ్చుకుంటూ నీ తలమీదిగుడ్డ చిరిగిందే! చించి ఆ వెధవకు కట్టుకట్టావా? పోనీలే

ఆసగంకూడా వా మొఖానే వెయ్యి. నీకు నేను జల్తారు తలగుడ్డ నిస్తానంటూ వేలుని తీసుకుని వాని తలిదండ్రులవద్దకు పోయాడు.

వేలుని తలిదండ్రులు ఆరాతుతో తమ కుఱ్ఱవాడ్ని పంపడానికి ఒప్పుకున్నారు.

కళింగ రాతుతో వేలుడు మహారాష్ట్ర దేశంపోయి పన్నెండేండ్లున్నాడు. ఆ తర్వాత అంతలో ఆరాతు వ్యాపారం బాగాసాగింది గనక అనేకమైన గుఱ్ఱాలు, లొట్టిపిట్టలు, ఏనుగులమీద సరకులూ నాణ్యాలూ వేసుకుని స్వదేశం తిరిగి వెళ్ళుతూ వేలుడి వూరిలోనికి వచ్చి దిగారు. వేలుని తలిదండ్రులు వృద్ధులయిన కారణాన యింక మాఅబ్బాయిని మా వద్ద వదలిపొండన్నారు. ఆ రాతు "నేనూ వృద్ధు నౌతున్నా నండీ. మీవృద్ధాప్యానికి సాయంగా వేలునితో బాటు నా రెండవ కుమార్తెనిచ్చి పంపుతాను. ఆర్నెల్లు ఓపికపట్టండి!" అన్నాడు. వారూ నిండు సంతోషంవల్ల వూరుకున్నారు.

కళింగరాతూ, వేలుడూ పరివారంతో కళింగదేశానికి పయినమైనారు. పోతూపోతూ వేలుడు పేదరాసి పెద్దమ్మను పరామర్శ చేశాడు.

ఆవిడె పాపం మంచమెక్కింది. ఆవిడె పూటకూటి యింటి నిప్పుడు ఆమె కూతురు కలిమి లేముల చిన్నమ్మ యజమాయిస్తున్నది. పెద్దమ్మ వేలుని చూచి సంతోషించి "కాలుడేమైనాడో తెలుసా? దారి దోపిడి గాండ్లకు దొరైనాడు! అంతే! ఎవరికెట్లా రాసిపెట్టుందో! నీవు తిరిగి వచ్చేదాకా వుంటానో వుండనో, చిన్నమ్మ వుంటుందిలే నాయనా!" అన్నది.

వేలుడు కళింగదేశము పోగానే కళింగరాతు తన చిన్నకూతురు శీల అనే పడుచునిచ్చి పెండ్లిచేసి సగ మాస్తినిచ్చి పంపాడు.

భార్యతో కలిసి స్వగ్రామం వచ్చాడు వేలుడు. తలి దండ్రులను వైభోగంలో నుంచాడు.

కాలుడు మహారాష్ట్ర దేశానికి దోపిడిపోగా అక్కడ వాడ్ని పట్టుకొని చంపివేశారని తెలిసింది.

పేదరాసి పెద్దమ్మ పోగానే కలిమిలేముల చిన్నమ్మ పూటకూటి యింటిని అందరి అనుకూలంగా సాగించింది.

# చెట్లు? కాయలు?? పండ్లు???

రచన: బి. సూర్యప్రకాశరావు (నిడదవోలు)

## (బాల - వృక్ష శాస్త్రము)

[బాలా! నువ్వు ఎన్నో చెట్లు, కాయలు, పండ్లు చూచివుంటావు. ఏదీ—ఈపండ్లు, ఈకాయలు, ఈచెట్లు ఏవో చెప్పుకోగలవా ?]

1. కాయ యెరుపు పండు నలుపు.
2. ఎప్పుడు కాయలు కాచే చెట్టు.
3. విత్తనములు లేని పండు.
4. రాత్రులందు నిద్రపోయేచెట్టు.
5. పువ్వులు పూయని చెట్టు.
6. కాయలు కాయని పువ్వు.
7. ముండ్లతో నిండిన పండు.
8. మూడు గింజలువుండే పండు.
9. కొన్ని సం॥ల వరకు చెడిపోవని కాయ.
10. కాయ చేదు పండు తీపి.
11. చిలుకముక్కంత యెర్రగావుండే విత్తనము.
12. పండుపైన మొక్కవున్న పండు.
13. చెట్టుపైన మొక్కలను తయారుచేయు చెట్టు.
14. పండుపైన విత్తనమున్న పండు.
15. నల్లగావుండే పువ్వు.
16. ఎరుపు, తెలుపు కలసివున్నపువ్వు.
17. తెల్లగావుండే పండు.
18. కాయ తింటాము, ఆచెట్టుకు కాయకనపడదు. గుమ్మడికాయంత పెద్దది.

19. పువ్వులుపూస్తుంది, కాయలుకాయదు. కాయలుతింటాము.
20. మూడురకాల విత్తనాలు. ఒకే ఆకారములో వుంటాయి.
21. చెట్టు అంతటికి ఒక్కే-పువ్వు.
22. పూతికపుడకలాగ సన్నని ఆకులుగల పెద్దచెట్టు.
23. ఆకుపచ్చగవుండే పువ్వు.
24. ఈ పువ్వునుండి సారాయి తయారుచేస్తారు.
25. కూరకు పనికివచ్చే పువ్వు.
26. చెడువాసనకొట్టే పువ్వు.
27. ఈ చెట్టును చూచి మనుష్యులు పారిపోతారు.
28. కొమ్మలులేనిచెట్టు
29. పదిరకాల ఆహారపదార్థములను ఇచ్చేచెట్టు.

(జవాబులు ఈ సంచికలోనే చూడండి)


రీటా తలవెండ్రుకలను పెంచును



రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును. సీసా 15 అ.

RITA
HAIR TONIC



# ప్రకాశం ఓడిపొయ్యాడు

రచన: మల్లిక్ బి. ఏ.

ప్రకాశం వాళ్ళవీధిలో పిల్లలందరికంటె పెద్దవాడు. వాడికిచాలా బలంఉంది. ఆ వీధిలో పిల్లలందరు వాడి స్నేహితులే! వాడితో స్నేహంచెయ్యని వాళ్ళని బాగా తన్నేస్తాడు. అందువల్ల వాణ్ణి చూస్తే అందరికీ భయం.

ఒకనాడు మధ్యాహ్నం పిల్లలందరు చెరువుకట్టకింద మర్రిచెట్టు నీడలో గోలీలాట ఆడుకుంటున్నారు. ఇంతలోకే ప్రకాశం దూరాన్నించి పరుగెత్తుకుంటూ వచ్చి, "ఒరేయ్! మీకో మంచి మాట చెబుతాగాని వింటారా?" అని అందర్ని అడిగాడు. వింటామన్నారందరు.

"చెరువు కాలవ కవతల పెద్ద మామిడితోట వుంది మీకు తెలుసుగా! ఆ తోటలో వున్నాయిరా వేల వేల మామిడిపళ్ళు. ఆ పళ్ళు కోసుకో తినాలిగాని; ఎందుకురా యీ పాడు గోలీలాట. అక్కడికెళ్ళిపోదాం రండిరా" అని పిల్చాడు ప్రకాశం.

"ఆ తోటలో కెళ్ళామంటే కర్రతీసుకొని ఒళ్ళు విరగ్గొట్టేస్తాడు తోటమాలి. తెలుసా?" అన్నాడు వెంకట్రావు.

"వాడిమొహం, వాడేమిటొరి మనల్ని కొట్టేది. వాడలా చేశాడంటే వాడి గుడిసెను తగలబెట్టేస్తాం. అసలు తోట ఎవరిదనుకున్నారు?"

"ఎవరిది?"

"మా మామ వాళ్ళదోయ్, వేసవెలి మామామ నడిగితే ఎవ

పళ్లు కావాలంటే అన్ని కోసుకో మన్నాడు. ఇంక మనకు భయ మెందుకురా? పోదాం పదండి'' అంటూ ప్రకాశం వాళ్ళందర్ని కదిలించాడు.

ఎర్రని ఎండలో బయలుదేరారు అందరు. మామిడి తోట చుట్టూ ముళ్ళకంప వేసుంది. తోటమాలి గుడిసె చివరలో వుంది. తోటమాలి గుడిసెలో పడుకోని నిద్రపోతున్నాడు. ఆ చుట్టుప్రక్కల మనుష్యులెవ్వరు లేరు. పక్షులుకూడా ఎండలో తిరగలేక గూళ్ళలో దాక్కున్నాయి. ప్రకాశంవచ్చి నెమ్మదిగా ఆ ముళ్ళకంపను పక్కకు తోసి చిన్నదారి తయారు చేశాడు. ఆ దారిగుండా గబగబ లోపలి కెళ్ళా రందరు. ఆ పళ్ళనుచూచి బలే సంతోషించారు.

"వెంకట్రావ్, మీరంతా చప్పుడు చెయ్యకుండా చెట్టెక్కి పళ్ళుకోసి కింద పడవెయ్యండి. నేనన్నిఏరి యీసంచిలో దాస్తాను. గబగబ ఎక్కి కొయ్యాలి. కాని య్యండిరా" అని తొందర చేశాడు ప్రకాశం.

నిమిషంలో అందరు కోతుల్లాగా చెట్టెక్కి నాలుగు కొమ్మల మీదికెళ్ళి గబగబ పళ్లుకోసి కింద వేశారు. ప్రకాశం అన్ని ఏరుకొని సంచిలో దాచాడు. కొద్దిసేపట్లోనే సంచి నిండిపోయింది మామిడి పళ్లతోటి.

"ఒరేయ్, వెంకట్రావ్, ఇంక చాలు దిగిరండిరా తొందరగా వెళ్దాం. మానాన్న కోప్పడుతాడురా తొందరగా ఇంటికి వెళ్ళకపోతే. కావాలంటే రేపు మళ్ళీవస్తాములే." అని ప్రకాశం చెప్పగానే అందరు చెట్టు దిగి వచ్చారు. అప్పుడే దూరాన్నుంచి పెద్దకేకలు వినిపించాయి. తోటమాలి అప్పుడే నిద్ర మేలుకొని వీళ్ళనుచూచి కేక లేసుకుంటూ కర్రపుచ్చుకొని పరుగెత్తుతున్నాడు. వాణ్ణిచూచా రందరు. ఒక్కగంతేసి బైటకొచ్చి జోరుగా పరుగెత్తారు. ఇంక తోటమాలి ఏంచేస్తాడు! గుడిసెలో కెళ్ళాడు పాపం.

అట్లా చాలాదూరం పరుగెత్తి పరుగెత్తి పొలాలమధ్య ఒక బావి వుంటె దాని గట్టుమీద కొచ్చి కూర్చున్నారు ఆకుర్రాళ్ళు.

"ప్రకాశం, బలేవాడివిరా, బలే కోతలు కోశావే యీతోట మీవాళ్ళదని. ఎప్పుడు యిట్లాగే మోసం చేస్తుంటావురా మమ్మల్ని" అన్నాడు వెంకట్రావు.

"వాళ్ల మామకి తోటలేదు, గీటలేదు. మనల్ని లాక్కెళ్లడానికి అబద్ధాలు చెప్పాడురా" అన్నాడు రాముడు.

"వాడు ఒక్కడికే భయం గదూ! మనంగూడాపోతే ధైర్యంగా వుండొచ్చు" అని శంకరుడన్నాడు.

"అంతేరా, ప్రకాశం?" అని ప్రకాశా న్నడిగాడు కృష్ణమూర్తి.

"ఎంత పిచ్చివాళ్లురా మీరు. తోట ఎవడిదైతేనేంరా? మనకు కావాల్సినవి మామిడిపళ్లు. అవి మనకొచ్చాయి. అదేచాలు. బాగా తినకుండా ఎందుకురా యీపిచ్చివాగుడు" అన్నాడు ప్రకాశం.

అందరు నవ్వారు.

అప్పటికి ఎండ తగ్గిపోయింది. చల్లనిగాలి వీస్తోంది. బావిగట్టు మీద వేపచెట్టుంది. పచ్చని పొలాలు చూస్తూ కూర్చున్నారందరు. వెంకట్రావు లేచి, "ప్రకాశం, ఆసంచిలో ఎందుకురా పళ్లు దాచుకోటం? మన పొట్టలో దాచుకుందాం" అనేసరికి మళ్ళీ నవ్వారందరు.

"అయితే మీరు వరసగా లేచి నిలుచోండి" అని ప్రకాశం అనగానే అందరులేచి నిల్చున్నారు. ప్రకాశం ఒక్కొక్కడికి ఒక్కొక్క మామిడి పండిచ్చాడు.

"ఒక్కొక్కటేరా, మాకు" అన్నాడు శంకరుడు.

"అవును. మీ యింట్లో మామిడి పళ్లు కొంటే మీకు ఒక్కొక్కపండేగదురా యిచ్చేది" అన్నాడు ప్రకాశం.

"ప్రకాశం, నీకిదిన్యాయమేరా? మేము హాయిగా ఆడుకుంటూంటే మమ్మల్ని అబద్ధాలుచెప్పి మోసం చేసి లాక్కొచ్చి మాచేత పళ్ళు

కోయించావు దొంగ తనంగా. ఇంతా చేయించి మాకు ఒక్కొక్క పండేనట్రా యిచ్చేది'' అని చెప్పాడు వెంకట్రావు.

కృ— మరి నీకెన్ని పండ్లు కావాలిరా ప్రకాశం?

ప్ర— నా సంగతి మీ కెందు కోయ్?

శం— ఆ సంచిలోవన్నీ వాడి కేరా!

ప్ర— నాసంగతి మీ క క్క ర్లేదు. మిమ్మల్ని వూరికే వుంచ లేదుగా. సంచినాది. నాయిష్టం. అసలు నేనేగా మిమ్మల్ని తోటకు పిల్చుకొచ్చింది. లేకపోతే మీరా వెధవ గోలీ లాడుకుంటూ వుండే వాళ్ళు. అప్పుడు మీ మొహానికి పండు లేదు, మన్ను లేదు.

వెం— అదంతాస రేలేవోయ్. అట్లాగైతే మేమంతా రాకపోతే అసలీపళ్లు వచ్చేవా నీకు? నువ్వు మమ్మల్నిక్కడికి తీసుకొచ్చావు. మేమందరము చెట్టెక్కి పళ్ళు కోశాము. మనమంతాకలిసి సంపా దించిన పళ్ళివి. కాబట్టి అందరికి సమానంగా రావాలి. ఏంరా ఏమం టారు?

అందరు— అంతేరా వెంక ట్రావ్. బలే చెప్పావు. అందరికి సమానంగానేరావాలి'' అన్నారు.



శం— ఆ సంచిలో వుండే పళ్ళన్నీ కిందపోసి అందరూ పంచుకోవాలి.

ఈ మాటలు వినేసరికి ప్రకాశానికి బలే కోపంవచ్చింది.

ప్ర— నేను దానికి ఒప్పుకోనురా! ఏమైనాసరే. ఏంచేస్తారో చూస్తానుగా!

మిగత వాళ్ళందరికి కోపమొచ్చింది.

శర్మ— "అయితే యీముష్టి పండు నాకక్కరలేదు.'' అని కిందపారేశాడు. వెంటనేఅందరూవాళ్ళ కిచ్చిన పళ్ళను కిందపారేశారు. వాళ్ళందరు ఒకటైనారు.

శేఖరం— ఒరేయ్ వెంకట్రావ్ మనంవెళ్ళి ఆ తోటమాలీతో వీడిమీద చెప్పేద్దాం.

ప్ర— నాకేం భయమనుకున్నారా. పొండి. చెప్పుకోపోండి. తోటమాలికాదు. వాడి తాత వచ్చినా నాకేం భయంలేదు.

శం— మీనాన్నగారితో వెళ్ళి చెప్పేస్తాం తెలుసా!

ప్ర— ఓ! చెప్పుకోండి. ఎవడితోనైనా చెప్పుకోండి. భయం లేదు. మీ మాదిరి పిరికివాణ్ణను కున్నారా?

వెం— సరే మా కేమీ అక్కరలేదు. ఇంక నీ స్నేహితం కూడా మా కక్కరలేదు. మేం వెళ్ళిపోతాం'' అంటూ వెళ్ళిపోబోయ్యారు.

ప్ర— "ఒరేయ్! నిజంగానే వెళ్తారా. జాగ్రత ఒక్కొక్కడికి ఒళ్ళు విరగొట్టేస్తాను ఎక్కడైనా కనిపిస్తే. బుర్ర పగులుతుంది జాగ్రత. బాగా తెలుసుకోండి'' అన్నాడు.

ఈ మాట వినేసరికి అందరూ ఒకే మాటు ఆగి పొయ్యారు. ప్రకాశం నిజంగా తంతాడని వాళ్లకు భయంపుట్టింది. ఏమీ చెయ్యలేక తిరిగి వేపచెట్టు కింది కొచ్చారు. సూర్యుడు అస్తమిస్తున్నాడు. వరిపొలాల్లో పనిచేసే వాళ్లందరు యింటికి పోతున్నారు. తొందరగా యింటికి వెళ్లకపోతే నాన్న తంతాడేమోనని ప్రతివాడికి భయంకలిగింది. తిరిగి వెళ్లిపోదామంటే ప్రకాశంతంతాడు. ఇదంతా

తల్చుకునే సరికి అందరికి ఏడుపొచ్చింది. కళ్ళలోనుంచి నీరు కారుతూంది. అందరూ ప్రకాశాన్ని చూస్తున్నారు భయంతో. ప్రకాశం గూడ వాళ్లందర్నీ చూచాడు కొద్దిసేపు. వాడిక్కూడా ఏడుపొచ్చింది. కళ్ళలోంచి నీళ్ళు కారాయి. వెంకట్రావు దగ్గరికెళ్ళి "ఏడవద్దురా. మిమ్మల్ని ఏంచెయ్యనులే. అందరం సమానంగానే పంచుకుందాం" అని ఓదార్చాడు. అందరితో అదేమాట చెప్పాడు. అందరూ ఏడుపు మానేశారు. పళ్లన్నీ నేలమీద పోసి అందరు సమానంగా పంచుకున్నారు. బలే సంతోషపడ్డారందరు. ప్రకాశం ఓడిపొయ్యాడు చివరకు. అప్పుడప్పుడే చీకటిపడుతోంది. మామిడిపళ్ళు తింటూ, ఆడుతూ, పాడుతూ, కేకలేసుకుంటూ యింటికి కెళ్ళారందరూ.

# జాగ్రఫీ క్లాసు




# బాలలు వేసిన బొమ్మలు

అంకెలతో—



ఈపై రెండుబొమ్మలూ పంపినవారు: ఏ. భవన్నారాయణ (బెజవాడ)



ఈ బొమ్మ బాలచిత్రకారుడు "బాపూ" రచన.

**బాల:** ముఖ్యంగా ఇది చదవండి.

"బాల" ఆఫీసు పెద్దఇంటికి మారింది. అంచేత మీరు ఇక ముందు రాసేఉత్తరాలన్నీ—

"బాల" నెం 1, లజ్, మైలాపూర్, మద్రాసు 4

అనిరాయాలి.

మేనేజరు.

ఆ బాలగోపాలాన్ని ఆనందపరవశులనుచేసే మహత్తరచిత్రం

అద్దంకి, జయమ్మ నటించిన

## శ్రీ వెంకట్రామా పిక్చర్సువారి




# బ్రహ్మరథం

అతిత్వరలో

మీ అభిమాన ప్రదర్శన శాలల్లో ప్రదర్శన మవుతుంది.

## అంతా చూచి ఆనందించండి

| కవి | ఆర్టు | నృత్యం | సంగీతం |
|---|---|---|---|
| బలిజేపల్లి | టి. వి. ఎస్. శర్మ | వెంపటి | మోతీబాబు |

స్టూడియో: శోభనాచల

దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి బి. ఎ.

వివరములకు :

ఆంధ్రా: పూర్ణాపిక్చర్సు, బెజవాడ.

రాయలసీమ: మల్లికార్జునా పిక్చర్సు, నంద్యాల.

నైజామ్: దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, హైదరాబాదు.

# గ్రైప్ సిరప్




గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు, శిశువులకు బాధలేని, హాయి అయిన విరేచనకారి. పిల్లల ఆరోగ్యాన్ని గురించి కాస్త అనుమానం తగిలితే, ఒక మోతాదు గ్రైప్ సిరప్ యివ్వండి.

ఐ. టి. యల్. ప్రొడక్టు

తయారు: మైసూరు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం. బెంగుళూరు,

సెల్లింగ్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెని, లిమిటెడ్, మద్రాసు.



## ఏడ్చువారిని నవ్వించును




## చెట్లు? కాయలు?? పండ్లు???

(56 పేజీలోని ప్రశ్నలకు జవాబులు)

(1) చిట్టీతపండు, (2) కొబ్బరిచెట్టు. (3) అరటిపండు, లేక ఆపిల్ పండు. (4) నిద్రగన్నేరుచెట్టు, లేక దిరిసినచెట్టు, (5) కర్రపెండ్లముచెట్టు, లేక కంద. (6) గులాబిపువ్వు. (7) అనాసపండు. (8) తాటిపండు. (9) కొబ్బరికాయ. (10) వేపపండు. (11) గురివిందగింజ. (12) అనాసపండు. (13) కిత్తనారచెట్టు. (14) జీడిపండు. (15) నల్లకలువ. (16) తామరపువ్వు. (17) వెలగపండు, లేక గులాబ్ జామ్. (18) పనసకాయ. (19) వేరుశెనగకాయలు. (20) మిరియపుగింజ, బొప్పాయిగింజ, చంద్రగంటిగింజ, (21) ప్రొద్దుతిరుగుడుపువ్వు. (22) సర్వేసుచెట్టు. (23) సంపంగి. (24) ఇప్పపువ్వు. (25) కేబేజిపువ్వు, లేక అరటిపువ్వు. (26) కసిందపువ్వు. (27) దూలకొండ. (28) ఈతచెట్టు. (29) తాడి (ముంజులు, తాటిపండు, తేగలు, బుర్రగుంజు, తాండ్ర, తాటిరొట్టె, కల్లు, సారాయి, బెల్లము, తాటిమువ్వ)

# నేస్తాలు

బాలలూ!

ఉత్తరాల ద్వారా "నేస్తాలు" కావడం, చక్కని ఉత్తరప్రత్యుత్తరాలు రాసుకోడం బలేసరదాగా వుందంటూ బాలలు రాస్తున్నారు. ఇదుగో మీకు కావాలంటే ఇంకా కొందరు నేస్తాలు; (15 ఏళ్లు లోపు వారికి మాత్రమే.)

... ...

కే. అమ్మాజమ్మ (14), c/o శ్రీ కే. వెంకటనరసయ్యానాయుడు గారు, మెయిన్ రోడ్డు, సాలూరు: బాగా హార్మోనియం వాయించడం వచ్చును. హార్మోనియం వచ్చిన నేస్తం కావాలి.

... ...

బి. వి. రాధారమణగుప్త c/o బి. వెంకటరత్నం సన్సు, బట్టల వ్యాపారం, పాలకొల్లు: చాలా బాగా రాయగలడు, చదవగలడు. నేస్తాలు కావాలి. జవాబు తప్పక రాస్తాడు.

... ...

ఎ. వి. యస్. కృష్ణ (10) c/o శ్రీ అంగర నరసింహారావుగారు, రిటైరు ఇంజినీరు, దానవాయిపేట, రాజమండ్రి: ఫిడేలు వాయించడం వచ్చు; పాటలు పాడగలడు. ఫిడేలువచ్చిన నేస్తాలుకావాలి.

... ...

సూరిశెట్టి జీవరక్షణరావు, కార్యదర్శి, బాలకాంగ్రెస్, గవరపాలెం, అనకాపల్లి: కావాలి! కావాలి! రాజకీయాల్లో సరదా వున్న నేస్తాలు కావాలి.

... ...

పి. మాధవరావు, వెల్‌కంహోటలు, గాంధినగర్, బెజవాడ: ఫోటోగ్రఫీ; ప్రపంచంలో రకరకాల తపాలాబిళ్ళలు సంపాదించి దాచడం యీఅబ్బాయిసరదాలు. తనదగ్గర 2,000 రకరకాల తపాలాబిళ్లలు వున్నాయి. ఇటువంటి సరదాగల నేస్తాలు కావాలి.

# బాలసంఘాలు

**జలుమూరు బాలసంఘం :**

ఆగస్టు 16 వ తేదీని స్థాపించ బడింది. ఆగస్టు 15 వ తేదీని బోర్డుహాయర్ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో పతాకోత్సవం, ఉపన్యాసములు జరిగినవి. శ్రీ డబ్బీరు అనంత జగన్నాధరావుగారు, బి. ధర్మారావుగారు, కర్రి సూర్యనారయణరావు, అ. వెంకట్రావుగార్లు ఉత్సాహముతో పని చేసిరి.

**వాల్తేరు సుభాసుబోసు బాల సంఘం :**

ఆగస్టు 15 తేదీన స్వతంత్రోత్సవం జెండా ఎగురవేయుటతో జరిగింది. సభలో పి. హరనాధ్ గారు, ఎ. వెంకట్రావు గారు ఉపన్యాసించిరి. పోటీలలో గెలుపొందిన శ్రీ హర ప్రసాదరావు, కాశీనాధ్, రామ శంకర్రావు గార్లకు మిఠాయి పొట్లములు బహుమతి ఇయ్య బడెను. సభ్యులందరికీ మిఠాయి పంచి పెట్ట బడెను.

**బాపూజీ బాలభటసంఘము, తిరుపతి :**

మిట్టవీధి ప్రాధమిక పాఠశాలలో యీసంఘం 40మంది సభ్యులతో స్థాపించ బడింది. ఆగస్టు 15 తేదీనాడు సైకిళ్లపై నాయకుల పఠములు ఊరేగింప బడెను. శ్రీ జె. వెంకట సుబ్బయ్యగారు జెండా ఎగురవేసిరి; మిఠాయి పంపకముతో సభముగిసింది.

**కొమరగిరి పట్నంబోర్డు హాయ్యర్ ఎలిమెంటరీ విద్యార్థి సంఘం :**

21 తేదీలి శ్రీ రఘుపతిగారి అధ్యక్షతను సమావేశం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం జయప్రదముగా జరిపినందులకు, శ్రీ గుఱ్ఱం రామన్న, శ్రీ కె.ఎ అమృతరాజుగార్లకు శ్రీ గంటి సుబ్బారావుగారిచే బహుకరింప బడెను.

**నేతాజీ బాలసంఘము: గుంటూరు**

20 మంది సభ్యులు గలరు. 12 బాల పుస్తకములు గలవు. ఉత్సాహముగా పని చేయుచున్నారు.

**దువ్వూరు విద్యార్థి సంఘం :**

ఆగస్టు 7 వ తేదీని సమావేశమైనది. 52 సభ్యులు, అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటరెడ్డిగారు. కార్యదర్శులు, ఎస్. వి. రమణయ్య. జి. కృష్ణారెడ్డిగార్లు. సమావేశము ప్రతినెల రెండుసార్లు జరుగుటకు తీర్మానించ బడెను.

**కాశీబుగ్గ రైల్వే విద్యార్థి సంఘం:**

స్వతంత్ర్యదినోత్సవం 200 మంది సభ్యులు ఊరేగింపులతోను పోటీపందెములతోను బహుమానములతోను అలా

హారములతోను జెండాపాటలతోను జయప్రదంగా జరిగింది.

కంకిపాడు బాలసంఘము :

ఆగస్టు 15 తేదీని యీసంఘం సమావేశమై శ్రీజోశ్యుల నరసమాంబ చంద్రవతి; భా॥ శ్రీరామమూర్తిగార్లను మెంబర్లుగా చేర్చుకొని సభ శ్రీమద్దూరి దుర్గాంబగారి ఉపన్యాసముతోను అల్పాహారములముతోను జయప్రదంగా ముగిసింది.

కాంగ్రెస్ బాల సంఘం: రాజమండ్రీ.

ఆగస్టు 15 తేదీని జండా ఉత్సవముతోను సభతోను ఆట పోటీల బహుమతులతోను జయప్రదంగా జరిగింది. దొంతశెట్టి వీరభద్రరావు యం. ఏడుకొండలరావు; నరసింహారావు బి. రంగారావుగార్లు పాల్గొన్నారు.

శ్రీ వెంకట రమణా బాలానంద సంఘం:

ఈసంఘము ఆగస్టు 10 వ తేదీని శ్రీ కె. కమలప్పడుగారి ఆధిపత్యాన్ని స్థాపించబడింది. ఎనిమిది మంది సభ్యులతో శ్రీకోదండ రామినాయుడుగారు అధ్యక్షులు శ్రీమల్లికార్జనస్వామి కార్యదర్శిగాను ఎన్నుకొన బడిరి.

స్వాతంత్ర్యోత్సవం ఊరేగింపుతోను హరికథా కాలక్షేపంతోను; భాగవతేముతోను ఉపన్యాసములతో జయప్రదంగా జరిగింది. అని శ్రీ కె. వి. రమణమూర్తిగారు వ్రాయుచున్నారు.

విజయవాడ శ్రీభవానీ హిందూ ప్రాథమిక పాఠశాల.

ఆగస్టు 15 వ తేదీని బాలబాలికల ఊరేగింపు, జెండా పాటలతోను, శ్రీ పో. ధర్మరాజు శర్మగారిచే పతాకోత్సవము; శ్రీ పి. నరసింహాగారి అధ్యక్షతను ప్రమాణపత్ర పఠనము, అల్పాహారవిందూ, జాతీయ గీతములతోను సభ జయప్రదంగా జరిగిది.

రాజమండ్రీ శ్రీకరుణేశ్వరీ నాట్యమండలివారు 16 తేదీ రాత్రి వీరబాల్బిలి నాటిక ప్రదర్శించిరి.

ఉదయభాను బాలసంఘం : మైలాపూరు

ఈసంఘం వారు ఆంధ్రమహిళా భవనంలో స్వాతంత్రోత్సవం జరిపారు. శ్రీ అమ్మన్నరాజగారు అధ్యక్షత వహించారు. శ్రీ విస్సా అప్పారావుగారు బాల సంఘాలగురించి ఉపన్యశించారు. 'బాల' బృందమువారు చిట్టి నాటికలు ప్రదర్శించారు. సభ జయప్రదంగా జరిగింది.

### పొందుగల బాల సంఘం:

ఆగష్టు 15 తేదీ స్వాతంత్ర్యదినోత్సవం జయప్రదంగా జరిపారు. ఉదయం ఆటపోటీలు, బహుమానాలు, మధ్యాహ్నం కొత్త కార్యవర్గ సభ్యుల ఎన్నిక; రాత్రి "అల్లరి సూర్యం" అను నాటకం వేశారు. నూతన కార్యవర్గంలో శ్రీ సా. లక్ష్మీనారాయణరావు, ఆకూరి పైదారెడ్డి, ప. బసవ పున్నారావు, మా. రాజ గోపాలరావుగార్లు ఎన్నుకోబడ్డారు.

### యింతేరు బాల కాంగ్రెస్

శ్రీ కొసరాజు ఆచ్చయ్యగారు జరిపించిన సభలో బాలకాంగ్రెస్ 16 వ తేదీ సాయంత్రం స్థాపించ బడింది. ఆర్గనైజర్: కొంత్రపాటి వెంకట సుబ్బారావు.

### ఆంధ్ర బాల సంఘము ఖర్గపూర్:


ఈసంఘ బాలబాలికలు స్వాతంత్ర దినోత్సవం అతివైభవంగా జరిపారు. మత కలహములచే ఊరేగింపులేదు. జండా ప్రతిష్ట. అజాద్ హింద్ మిలిటరీ నమస్కారము పిల్లలు చేసిరి.

### సుభాస్ బాల సంఘం, మొయిద:

15 తేదీని జెండా వూరేగింపుతో, సాయంత్రం ఆట పోటీ బహుమానాలతో చాలా గొప్పగా జరిగింది.

బెజవాడలో చి|| విజయ లక్ష్మీ పాపాయమ్మా రావు నాలుగు జాతీయ పతాకాలుకొని ముచ్చటగా తాతగారితో 14 తేదీ రాత్రి సరిగా 12 గంటలకు స్వాతంత్రోత్సవం చేసింది. ఇలాగే ఇతర బాలలు కూడా ఉత్సవాలు చేసివుంటారు. వారికి మా జేజేలు.

జై హింద్



సుభాస్ బాలసంఘం, (మొయిద) పతాకోత్సవం.

# చుట్టాల అసంతృప్తి

లీల: కమలా! మొన్న మీయింటికి వచ్చిన చుట్టాలెవరే!

కమల: మా నాన్న పినతల్లి కూతురూ, ఆమెభర్తా నట. వెళ్లిపోయారులే. ఉన్న రెండుపూటలూ మా ప్రాణం విసిగించారు.

లీల: ఏంచేశారేమిటి?

కమల: మా అమ్మ చేసే వంట బాగుండదట. మా యింట్లో వున్న రెండు పూటలూ, మీ వంట రుచిగా వుండదు అని చెప్పతూనే వుంది, ఆవచ్చిన ఆవిడ.

లీల: ఆమాట నిజమేనే

కమల: ఏమిటి నిజం?


లీల: మీ అమ్మ కష్టపడి వంట వండుతుంది. అన్నీ బాగానే చేస్తుంది కాని, కూరలలోనూ పచ్చళ్లలోనూ మంచి ఇంగువ వెయ్యదు. మంచి ఇంగువ వేస్తే, కూరలూ, పచ్చళ్లూ ఘుమ ఘుమ లాడుతూ వుంటాయి.

కమల: మంచియింగువఅంటే ఏది?

లీల: తిలక్ మార్కు ఇంగువ. మాయింట్లో రోజూ అదే వుపయోగిస్తాము.

కమల: అది ఎక్కడ దొరుకుతుంది?

లీల: తిలక్ మార్కు ఇంగువ అన్ని చోట్లా దొరుకుతుంది. లేదా, గోపాల్ జీ చాంపిఅండుకో, 30, గోవిందప్ప నాయక్ వీధి, జి. టి., మదరాసు, వారివద్ద దొరుకుతుంది.




[బాలలు డైరీ రాయడం నేర్చుకోవాలి. డైరీ రాస్తే ఎంతో ఉపయోగం. మేము ఈ నెల మదరాసు నుంచి చి|| వల్లూరి సావిత్రి పంపిన డైరీ ప్రచురించాం చదవండి...సం||

తేది. ఆగస్టు

1 ఇవాళ అమ్మ, దేవుడికి పానకం, వడపప్పు నైవేద్యం పెట్టింది. నేను, రామం, శకుంతల ప్రసాదం కళ్ల కద్దుకుని తిన్నాం.

2 నా పెన్నులో సిరా పోసుకుంటూంటే నా చొక్కామీద ఒలికింది. అమ్మకి తెలుస్తే ఏమంటుందో! భయంగా వుంది.

3 ఇవాళ రేడియో ప్రోగ్రాం. దేశ దేశాల ఆంధ్రబాలికల నాటకం వేశాం. చాల తమాషాగా వుంది.

4 తమ్ముడు ముఖం కడుక్కుని, తువ్వాలు కనిపించలేదని నాపరికిణీకి తుడిచేసేడు. నాకు కోపంవచ్చి, వాడిచొక్కా నీళ్లలోపడేశాను. అమ్మ నన్నే కోప్పడింది.

5 ఇవాళ సాయంకాలం మల్లెమొగ్గలు గుచ్చుకుని, తల్లో పెట్టుకున్నాను. ఒకదండ శకుంతలకిచ్చేను. అబ్బ! మల్లెపూవులు ఎంతసువాసన!

6 ఇవాళ నాకు జ్వరంగా ఉందని బడికి వెళ్లలేదు. మేష్టారికి శెలవు ఉత్తరం వ్రాసిపంపేను.

7 ఇవాళ హైదరాబాదు నుంచి అన్నయ్యా, వదినా వచ్చేరు. మా కందరికీ గాజులూ, మిఠాయి తెచ్చేరు.

8 మాకు ఇవాళే హిస్టరీ పరీక్ష అయింది. ఎన్ని మార్కులు వస్తాయో! నేను అన్నిప్రశ్నలూ బాగానే వ్రాశాను.

9 ఇవాళ అమ్మ జంతికలు చేసింది. నేను తింటూంటే, ఒక ముక్క పళ్లలో ఇరుక్కుని ఇటూరాదు అటూరాదు. కొంచెం నొప్పి పెట్టింది.

10 ఇవాళ రేడియోస్టేషన్కి వెళ్లాను. రేడియో అక్కయ్య రాలేదు. ఎంచేతో! అక్కయ్య రాకపోతే మాకేమీ తోచదు.

11 ఇవాళ బడిలో ఒకమ్మాయి గాజులు నాచేతికి తగిలి విరిగి పోయాయి.

పాపం, ఆ అమ్మాయి చేతికి గాజుగుచ్చుకను వెత్తురొచ్చింది. తడిగుడ్డకట్టేను.

12 ఎదురింటి కొబ్బరిచెట్టునుంచి ఒక కొబ్బరికాయ కిందపడింది. సుబ్బు దాన్ని పట్టుకని పారిపోయాడు.

13 ఇవాళ త్యాగయ్య సినీమాకి వెళ్లాం.

14 ఇవాళ బడినుంచి ఇంటికి వస్తూంటే, రామం "బాల" వచ్చిందని చెప్పేడు. శకుంతలకంటే నేనే ముందరవెళ్ళి తీసుకున్నాను. అబ్బ! ఎంత బాగుంది యీనెల మిఠాయి బాల! మిఠాయిలాగేవుంది.

15 ఇవాళ మనకి స్వాతంత్ర దినోత్సవం పండుగ, మాబడిలో కేసరిగారు జెండా ఎగరేశారు. మేం అందరం స్వరాజ్యంపాటలు పాడేం.

16 ఇవాళ బాలభటులమందరం కలిసి మెరీనా బీచికి వెళ్లేం. ఎంతో సరదాగా ఉంది.

17 ఇవాళ రేడియోపిల్లల ప్రోగ్రాం. రేడియోలో స్వతంత్ర దినోత్సవం చేసుకున్నాం. అబ్బ! ఎంతమంది పిల్లలు వచ్చేరు! నాగయ్యగారు కూడా వచ్చారు. ఒకమ్మాయి చాక్లెట్లన్నీ ఒక చక్కని మాలగాకట్టి, రేడియో అక్కయ్యమెళ్లో వేసింది. చాక్లెట్ల హారం ఎంతో బాగుంది! చక్కగా చెట్లక్రింద రేడియో ప్రోగ్రాం చేసుకున్నాం. మాకోసమని రంగులరాట్నం, బొమ్మలాట అన్నీ తెప్పించేరు. మాకందరికీ బిళ్లలు స్వరాజ్యజెండాలు పంచిపెట్టారు. ఫోటోలు తీశారు.

18 ఇవాళ మాకు బడిలేదు. "రంజాన్" పండుగ.

19 అమ్మ కొత్త జంబుకానాకొంది. అది శకుంతలకిట. నాకింకా మంచిది కొంటానంది.

20 సాయంకాలం బళ్లో ఆడుకుంటూంటే, వానబురదకి నాకొత్త పరికిణీ అంతా మురికి అయిపోయింది. నాకెంతో విచారంవేసింది.

21 ఇవాళ ఆంధ్రమహిళలో ఉదయభాను బాలసంఘసభ జరిగింది. లీలా, శంకు, పాములవాళ్లుగా బాగా నటించారు.

22 ఇవాళ ఎలుక, సబ్బుబిళ్లని కన్నంలో దాచేసింది. వెతగ్గా వెతగ్గా ఆఖరికి దొరికింది.

23 ఇవాళ సంగతులేమీ లేవు.

24 ఇవాళ మా రేడియో ప్రోగ్రాం. ఇంటికిరాగానే, బీచికి వెళ్దామంటే, అమ్మ వద్దంది.

25 కమల సిల్కుగుడ్డతో గులాబిపువ్వు కుట్టి నాకిచ్చింది. నేనుకూడా నేర్చుకున్నాను.

26. ఇవాళ అన్నయ్య బౌనుకి తీసుకు వెళ్లేడు. అక్కడ మూడుచక్రాల కారు చూసేను. తమాషాగా వుంది.

27 నాపుస్తకం అట్ట చిరిగిపోతే, కొత్త అట్ట వేసుకున్నాను.


28 నాతో షికారుకి శ్యామల్ని రమ్మంటే రానంది. దాన్నింకెప్పుడూ పిలవను.

29 ఇవాళ భారతిగారింటికి వెళ్లి ఆడుకున్నాను.

30 ఇవాళ నాపుస్తకాలన్నీ సర్దుకుని నీటుగా పెట్టుకున్నాను.

31 ఇవాళ రేడియో ప్రోగ్రాంకి రేడియోఅక్క రాలేదు. తరుచుగావుండిపోతోందని మాకు కోపంవచ్చింది.

# కొంగ జపం




ఉచితము ! ఉచితము !!

(ఆర్యవైశ్యుల చరిత్ర - శ్రీనివాస కన్యకాపరమేశ్వరీ చరిత్ర

**1. వాసవీ కన్యక :** ఈ గ్రంథములో అందమైన కన్యకా పరమేశ్వరీ త్రివర్ణ చిత్రపఠము, వచనకావ్యము (సంపూర్ణ చరిత్ర,) ముద్దులొలుకు పద్యకావ్యము, 102 గోత్రముల చరిత్రలు, విమర్శనాభాగములు గొప్పగా శోధించి వ్రాయబడినవి.

**2. వాసవీ విజయము** (రసవత్తరమైన నాటకము)
ముఖ్యముగా ప్రతివైశ్యుని ఇంటవుండవలసిన గ్రంథరాజము.
రూ 5లు గాని (విరాళముగా) అంతకుపైనగాని పంపినవారికిపైన వివరింపబడిన రెండు గ్రంథములు పంపించెదము.

రచన : శ్రీ విద్వాన్ గట్టి సత్యనారాయణ గుప్త.

వివరములకు : గునుపాటి రాధాకృష్ణయ్య
కార్యదర్శి, వాసవీ కన్యకాప్రచురణ కమిటీ
శిఖరంవారి వీధి, నెల్లూరు అని వ్రాయండి.



బాలల్లారా! భేష్ - మీ తెలివికి మెచ్చాను. కాని, క్రిందటినెల పజిలు ఒక్కరూ సరియైనజవాబు పంపలేదు. ఒకగది నల్లగావుండవలసింది, తెల్లగాపడింది. నిజమే. అది తప్పుకింద లెక్కచూడలేదు. కాని ఒకచోట మీరందరూ పప్పులో కాలువేశారు (ఇద్దరు తప్ప). లేకపోతే చాలామందిది రైటవును. పజిలంతా రైటుగా పంపినవారికి రూ 10 బహుమానం అని పజిలన్నయ్య రాశాడు. ఒక్కరూ పంపలేదు గనుక యీ పదిరూపాయిలూ, సెప్టెంబరు పజిలు రైటుగా పంపినవారికి ఇయ్యబడును. ఊఁ... మొదలెట్టండి. సెప్టెంబరు పజిలు పూర్తిచేసి వెంటనేపంపండి.

## ఒకతప్పు పంపినవారి పేర్లు

వాల్తేరు టి. సభాపతిరావు, కు. రాజామణి పట్నాయకు, పెదపూడి యా. పాపారావు, సు. నారాయణరావు; నెల్లూరు ఎమ్. సూర్యప్రకాశం; బరంపురం గా. జానకి. బ. బాలక్రిష్ణ; కాకినాడ స. వసుంధరాదేవి, బం. శ్రీరామమూర్తి, అం. రామచంద్రరావు, చింతా క్రిష్ణారావు, ఆ. మంగేశ్వరరావు; గుడివాడ ఆర్. కన్నమ్మ, పి. అరుణాంశురామ్, తా. ఇందిరాదేవి; ఏలూరు ర. వెం. చంద్రుడు, రా. పద్మినీదేవి, దా. ఇందిరాదేవి, సా. రాజబాలక్రిష, బి. కాత్యాయనిదేవి; శ్రీకాకుళము చి. భవానీదేవి, గో. అన్నపూర్ణమ్మ, ఎమ్. బి. కె. సీతాదేవి; పెండ్యాల ఎస్. విజయదుర్గ, మచిలీపట్నము తు. భాస్కరరావు, టి. బి. శంకర్‌సింగ్, వే. హనుమంతశాస్త్రి, టి. బి. హీరామన్ సింగ్, ఎన్. రాధాకృష్ణమూర్తి, చి. ఆంజనేయశాస్త్రి; నరసారావుపేట, వి. విజయకుమారి, సామర్లకోట కా. పాండురంగారావు, రాజమండ్రి పి. భారత స్వరాజ్యలక్ష్మి, దా. వెం. రమణారావు, పా. వెంకటచలపతిరావు, చె. వెంకటకృష్ణ కోకా వెంకటరెడ్డి, టి. విజయరామయ్య; కొ. వాసు, హెచ్. ఎన్. మిత్రా, వే. శ్రీరామరత్న, తెనాలి ఎల్. క్రిష్ణప్రసాద్; విజయనగరము సి. హెచ్. శరభేశ్వరరావు, టి. వి. రంగనాథాచారి; నరసాపురం చింతా బాలంభొట్లు, బొబ్బిలి ము. వెంకటసన్యాసమ్మ; బెజవాడ బా. విజయలక్ష్మి, జంధ్యాలశంకర్, మై. కమలాకుమారి, ఈ ప్రసన్నకుమారి, డి. స్వర్ణకుమారి;

కొవ్వూరు వు. నరసింహమూర్తి, కో. వేం. సూర్యనారాయణ, అంగార (అలమూరు పోస్టు) వాసా సర్వేశ్వరరావు, భీమవరం పురాణం పద్మప్రియ; గుంటూరు ఉ. శ్రీధరరావు, ఎ. వెంకట సూర్యానారాయణమూర్తి, మద్రాసు జె. ఈశ్వరప్రసాద్ వి. ఎస్. నారాయణమూర్తి, వే. సూర్యనారాయణమూర్తి, టి. రామసీత; నంద లూరు వి. కమలాబాయి, అమలాజీపేట పైడి జగన్నాథరావు; కాశీబుగ్గ దివాకర్ల సరోజిని; పాలకోలు లక్ష్మీనరసింహారావు; చీరాల ప. అలహాశింగర్, రఘుదేవ పురము కామాక్షిపింగళి. బొ. సీతారాముడు. మునిరాబాద్ (హాస్పెట్). ఆర్. నిర్మల, మానేపల్లి దుర్గాకుమారి; అమలాపురం, భ. సీతారామయ్య,

బాల వినోదపజిల్ 3 సరియైన చదరం:

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 మి | 2 రా | యి | ■ | 3 అ | త్త |
| ల్లి | 4 ము | ■ | 5 తె | ప్ప | ■ |
| ■ | ■ | 6 తి | ■ | ■ | 7 డ |
| 8 కా / గా / మా | 9 పు | ర | ము | ■ | బ్బు |
| ■ | చ్చి / చ్చు | గా | 10 సూ | 11 క | లు |
| 12 రా | వా | ళి | ■ | ల | ■ |

- మీరు, 'బాల'లోని చదరాన్నే కత్తిరించి, పూర్తిచేసి పంపాలి.
- మీ పూర్తి యడ్రసు, పేరు చదరం పక్కని రాయాలి.
- చదరం; "పజిలన్నయ్య"

'బాల' 1, లజ్ కార్నర్, మద్రాసు 4 కి పంపాలి.

# ఎన్ని—ఎన్ని—ఎన్ని?


ఆగస్టు మిఠాయి బాలలో "అ" మాట బొమ్మలో 'అ' అక్షరము తోవున్న ఎక్కువమాటలు చి॥ బి. జి. ప్రకాశం (విజయనగరం) పంపాడు. ఇదుగో ఆ మాటలు:

1 అమ్మ 2 అబ్బాయి 3 అవ్వ 4 అట్టు 5 అట్లకాడ 6 అగ్ని 7 అంతిక (పొయ్యి) 8 అశ్వము 9 అరటిచెట్టు 10 అంకుశము 11 అంబారి 12 అవని (భూమి) 13 అంగడి 14 అర్కుడు (సూర్యుడు) 15 అనంగము (ఆకాశము) 16 అనేకపము (ఏనుగు) 17 అజము (మేక) 18 అగారము (ఇల్లు) 19 అష్టము (ఎనిమిది) 20 అహము (పగలు) 21 అర్యుడు (కోమటి) 23అంగీ 23అరుగు 24 అమ్మకము 25 అమాంతగాడు (చిల్లర బేరగాడు) 26 అయనము (మార్గము) 27 అంకుశ ధరుడు (మావటి) 28 అమర (గడ్డి) 29 అవనిజము (చెట్టు).

[కొందరు ఒకే వస్తువుకి నాలుగైదు మాటలు పంపారు. అవి లెక్కలేదు.-సం]

# బాలవినోదపజిల్ — 4

## చదరం




### అడ్డంవరుస

1 బొజ్జదేముడు

4 ఛీ! ఛీ! దీనిమీద ఆడకూడదు

5 నీటి ఒడ్డున దొంగ

7 ఇదిలేకుండా చూసుకో, లేకపోతే నీ చదువుకే భంగం

11 ఈ కలి లేకపోతే మనకి చాలా ఇబ్బంది.

12 ఈ బంగారం చాలా గట్టిగా, తళతళ మెరుస్తూవుంటుంది.

### నిలువువరుస

1 దీనికికూడా విలువవుంది

2 నీ ఇది తగ్గిపోకూడదు.

3 మంచి ఇది ధనంమాట

6 చచ్చినా, బ్రతికినా దీని విలువ ఒకటే!

8 ఇది నష్టం (తిరగేసి) (రెండక్షరాలు)

9 కంట్లో ఇది అందమా? (రెండక్షరాలు)

10 నీగుండెలో ఇదివుందా?

బాల వినోదపజిల్ మాఘ 25 తేదీలోపుగా చేరాలి. తరువాత చేరినవి లెక్కచేయము. —"పజిలన్నయ్య."




ఆగస్టు

# బాలపోటీ

(గెలచినవారు)

ఆగస్టు "బాల" పోటీరచనలు కూడా చాలామంది పంపారు. కొందరు ప్రయాణాలు ఊహించి రాశారేగాని తాము నిజముగా చేసినవి రాయలేదు.

ఈ దిగువ వారికి బహుమానాలు నిశ్చయించాము—సం||

మొదటిబహుమానం (రూ 10)

చి|| విజయలక్ష్మి పాపమ్మ రావు (బెజవాడ)

రెండవబహుమానం (రూ 6)

చి|| నిష్టల అప్పలనరసమ్మ (బెజవాడ)

మూడవ బహుమానం

చి|| జి. చంపక (బెజవాడ)

ఇవికాకుండా ప్రత్యేక బహుమానాలు యీ దిగువవారికి పంపబడును.

1 N. రాధాకృష్ణమూర్తి (మచిలీపట్నం)

2 B. రాజేశ్వరి (కోరాపుట్టి)

3 P. అచ్యుతరాధాకృష్ణ (కాకినాడ)

---

"బాల" ఎడ్రసు మార్పు

1, లజ్ కార్నర్,

మైలాపూరు, మద్రాసు-4.

# ★ "బాల" పోటీ పరీక్ష ★

సెప్టెంబరు నెల పోటీ

## మొదటి బహుమానం రూ. 10
## రెండవ బహుమానం రూ. 6
## మూడవ బహుమానం రూ. 4

పిల్లలకు గొప్ప అవకాశం! ఉత్సాహం! ఆనందం!

ఈనెల పోటీ ప్రశ్న ఇది :

## "నూరు రూపాయిలు దొరికితే?"

బాలా! నీకు ఒక **నూరు** రూపాయలు బహుమానంగా ఇచ్చేరనుకో! ఆరూపాయిలు నీ ఇష్టంవచ్చినట్టు ఖర్చుచేసుకోవచ్చును. నువ్వు ఆ నూరురూపాయిలూ ఎలాగ ఖర్చుచేస్తావో, రెండు పేజీలకు మించకుండా (పావుతావు సైజులో) రాయవలెను. బాగా రాసినవారికి పైమూడు బహుమానములు ఇవ్వబడును.

## మీ రచనతో 4 అణాలు పంపండి

**నాలుగణాలు మనియార్డరుగాని, నాలుగు అణాబిళ్లలుగాని పంపండి.**

**పావలా బిళ్లలు పంపవద్దు.**

★ **ఈ పోటీలో 15 ఏళ్లకు లోపువారే చేరాలి.**

**కవరుమీద "బాల పోటీ" అని పెద్ద అక్షరాలతో రాయాలి.**

**మీ రచనలు మాకు సెప్టెంబరు 25 తేది లోపుగా చేరాలి.**

**ఈ పోటీలో 'బాల' ఎడిటర్‌గారి అభిప్రాయమే ఖాయము.**

**ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.**

**పై విలాసం ఇలా రాయండి.**

## "బాల పోటీ పరీక్ష"

c/o "బాల" 1, లజ్ కార్నర్, మదరాసు 4.



# రేడియో

## పిల్లల తెలుగు ప్రోగ్రాముల వివరాలు

[211 మీటర్లు, 31.36 మీటర్ల మీదా వినవచ్చు]

[ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

---

## సెప్టెంబరు

### 7-వ తేదీ ఆదివారం:

రారె చిన్నిపిల్లలార; చిటపట చినుకులు - పాట; కాగితపు పడవ - నాటిక; పుట్టినరోజులు; "ఊ" అంటే ఉలుకు; మీకథలు - కబుర్లు; చిక్కుప్రశ్న; పోదామా.

### 14-వ తేదీ ఆదివారం:

రారె చిన్నిపిల్లలార; ఆడుతోంది నెమలి - పాట; శివాజీ - భవాని - నాటిక; పుట్టినరోజులు; బండరాయి - నాటిక; మీకథలు, పాటలు; చిక్కుప్రశ్న; పోదామా.

### 21-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; కొక్కొరోకో - నాటిక; పుట్టినరోజులు; పొట్టి బావ ఉత్తరము; చిక్కుప్రశ్న; మీకథలు, పాటలు; పోదామా.


### 28-వ తేదీ ఆదివారం

రారె చిన్నిపిల్లలార; విమోచనము - నాటిక; పుట్టినరోజులు; ఝాన్సీ లక్ష్మీబాయి పాటకథ; మీకథలు, పాటలు; చిక్కుప్రశ్న; తాతయ్యకథ; పోదామా.


---

**Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras 4. Printed by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd., 15, Westcott Road, Royapettah, Madras-14.**





రేడియో పిల్లల



స్వాతంత్ర్యోత్సవం





# అమృతాంజనము

అమృతాంజనము వాడవేమి ?
నీదు - ఆదివ్యాధుల బాయవేమి ;

1 ప్రతిష్ఠాపనందది, సులభముగ చిక్కను
ఎటువంటినొప్పిని తృటిలోన నొక్కను
మితమైన వెలయనుచు మిగుల పేరెక్కను
తత్ఖ్యాతితోడ సంతతము అదిచొక్కను ॥అమృ॥

2 తలనొప్పి దానివాసనగొని తొలగును
కీళ్లనొప్పులు దానికీ వెఱిగితొలగును
పడిశములు దానిసంపర్కమున బఱచును
జలుబు రొంపలు దానిచాయగని వెఱచును ॥అమృ॥

3 ఆరోగ్యమున తేరి ఐశ్వర్యమునమీరి,
దేశీయ జాతీయ స్వాతంత్ర్యమునుగోరి,
పోరాడుచుండు వీరులకు, ఉద్యోగులకు,
కూరిమిని గూర్చగల సారమని తెలిసికొని ॥అమృ॥

4 అమృతాంజనం బవసరములేని దేహంబు
జగతిలో లేదనుచు చాటుప్రతిగేహంబు
విడువుమయ్యా ఇంక వెడగుసందేహంబు,
తడబడకపిదప సంగ్రహముంచు వేగంబు ॥అమృ॥

గరిమెళ్ల సత్యనారాయణ, బి. ఎ.